Reg. No. 1118

విడిపత్రిక ఒకటిణా.

లోకప్రసిద్ధి పొందిన
పి. వి. రాజన్ అండ్ కంపెనివారి
శ్రేష్ఠమైన మదరాసు సర్యం
పి. S. దుగంధ పొడుకుదాని
అన్నిటిలో పాటించండి. వర వివరములకు వ్రాయుము.
తయారుచేసినవారు } పి. వి. రాజన్ అండ్ కంపెనీ
బ్యాంకు రోడ్, వెస్టుమాంబళం, మద్రాసు.

ఆంధ్రపత్రిక

316091

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 4-8-1944 No 107

యునైటెడ్ కమర్షియల్ ఎమౌంట్ సర్కిలు.
ప్యాక్టరీ మధురరోడు తిరుచినాపల్లి
కార్యాలయము 129. పెద్దబజారు తిరుచినాపల్లి.
మంత్రా క్వాలిటి పట్టములు
అన్నిపూళ్లలో పరాబువ్యాపారులవద్ద దొరకును

'భారతస్వాతంత్ర్యప్రకటన జరిగిన మరుక్షణంలో అక్షరాజ్యాలు 'శరణార్థి' అనవచ్చు'

వెన్వెంటనే కాంగ్రెస్ కార్యవర్గసభ్యుల విడుదల?

గాంధిజీ జిన్నాగారితో రాయబారాలు జరుపగలందులకు

జర్మనీతో టర్కీ తెగతెంపులు

యుద్ధంలోకి దిగకపోవచ్చునని టర్కిష్ ప్రధాని

లండన్, ఆగస్టు 2: టర్కీప్రభుత్వం జర్మనీతో రాజకీయసంబంధం వదలకొన్నది.

బల్గేరియా, రుమేనియా దేవులందున్న టర్కీ స్థీమరులన్ని ఆలస్యంచేయకుండా తిరిగి రావాలని టర్కీప్రభుత్వం ప్రకటించింది.

జర్మనీ వార్తాసంస్థ టర్కీ విడబడుటగూర్చి బుధవారం ప్రకటించెను గాని విమర్శించలేదు.

టర్కీ ప్రధాని పారజోస్లుగారు నేడు గ్రాండు నేషనలు అసెంబ్లీలో యిట్లు తెలిపెను:-

జర్మనీతో రాజకీయార్థిక సంబంధం త్రెంచుకోమని టర్కీని ఇంగ్లాండు కోరెను. అమెరికాగూడ యీ కోర్కెను బలపరచెను. ఈ సందర్భంలో ఏర్పడగల కొన్ని కష్టాలను దాటుటకు టర్కీకి, ఆర్థిక సహాయము, యుద్ధపరికరాల సప్లయి కోరెను, అందుకు వారంగీకరించినందున బుధవారం రాత్రినుండి జర్మనీతో ఆర్థిక రాజకీయ సంబంధములు త్రెంచుకొన మంత్రివర్గంనిర్ణయించి నేషనలు అసెంబ్లీలో ఆమోదింపచేతునని బ్రిటిషు రాయబారికి తెలిపియుంటిని

"ఇపుడు మీరు చేయబోవు నిర్ణయం యుద్ధంలో దిగాలని కాదు. ఆత్మరక్షణ అవతలిపక్షం(జర్మనీ)నైతిరిబట్టి యుండును."

ప్రధాని ఉపన్యాసానంతరం 418 సభ్యులు ఏకగ్రీవంగా యిందుకు సంబంధించిన స్పేషలు చట్టం ఆమోదించిరి.

టర్కీలో నున్న జర్మను మిలిటరీ ఏజెంటులు పలువురు పంపివేయబడుదురు. వదలకొలదియున్న జర్మను సివిలు వ్యాపారస్థులు పోలీసునిగాక్రింద నుంచబడుదురు.

రాజకీయ ఖైదీలను భద్రతకొరకై నిర్బంధింపబడిన బ్రిటను రష్యా అమెరికా నివాసులను విడుదలచేయు చట్టం అతిత్వరగా అసెంబ్లీలో ఆమోదించబడెను. వారు పాపెనుపై దౌర్జన్య మొనర్చినందున అరెస్టుచేయబడిన జార్జి పాపెలాఫ్, లియనిడు కొన్నెలాఫ్ గార్లు శుక్రవారం విడుదలచేయబడుదురు

ధ్రువపడని వదంతులు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 2: గాంధిమహాత్ముడు సాంఘిక పరిష్కారపక్షమై ముస్లింలీగ్ అధ్యక్షులు జనాబ్ జిన్నాగారితో ఈ మాస మధ్యంలో రాయబారాలు జరుపనున్నారు గనుక అట్టి రాయబారములు జరుపగలందులకై కాంగ్రెస్ కార్యవర్గసభ్యుల నందరినీ వెన్వెంటనే ప్రభుత్వము విడుదల చేయనున్నదని ఇచట వదంతులు ప్రబలముగ నున్నవి. కాని ఇంతవరకూ ధ్రువపడలేదు.

'క్విట్ ఇండియా' తీర్మానం మహోన్నతమైనది

'డెయిలీవర్కర్' విలేఖరికి మహాత్ముని వివరణ

పంచగని, ఆగస్టు 2:

"మిత్రరాజ్యాలవారు 'ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ' అని ఏవేవో రకరకాల వచనాలు పలుకుతూ వున్నారు. నిజం చెప్పాలంటే నాకుగానీ, కొల్లగొట్టబడే రాజ్యాలకుగానీ, వాటి అర్థం శూన్యంగావుంది. కష్టాల్లోవున్న వారికి తియ్యనిమాటలతో కడుపు నిండదు. కొల్లగొట్టబడే రాజ్యాలంటే ఆఫ్రికా, ఆసియా ఖండవాసులని నా తాత్పర్యం.

"ప్రజాస్వామ్యాన్ని ఉద్ధరించడం కోసరమే మిత్రరాజ్యాలు యుద్ధం చేస్తున్నాయంటే ప్రపంచమంతటా కొల్లగొట్టబడే రాజ్యాలకు వారి ప్రజాస్వామ్యం వర్తించాలి. వాస్తవంగా చూస్తే అలా కన్పించటంలేదు. పైగా వ్యవహారాలు అందుకు విరుద్ధంగా వున్నాయి. భారతదేశంలో ఇప్పుడున్నంతగా పరిపాలనాభారం ఎప్పుడూ లేదు."

"భారతీయుల స్వాతంత్ర్యవాంఛను అరమరలేకుండా అంగీకరించి, నేను చెప్పిన పరిమితికి లోబడి దేశంలో బాధ్యతాయుతమైన జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించినట్లయితే మిత్రరాజ్యాల యుద్ధ ఆదర్శం పూర్తిగా మారిపోయేదంది. తాము గొప్ప ఆదర్శంకోసం పోరుచున్నట్లయితే, అక్షరాజ్యాలకూ, మిత్రరాజ్యాలకూ వ్యత్యాసం వున్నదని ఋజువు చెయ్యవలసుంటే ఇదే అవశ్యకర్తవ్యం."

అని గాంధిజీ లండన్ డెయిలీ వర్కర్ (కమ్యూనిస్టు) పత్రిక విలేఖరి "నైతికంగా మద్దతు యివ్వడం అంటే మీ అర్థం?" అన్న ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

"మిత్ర యుద్ధకృషికి సర్వసహాయం చేస్తామని మీ రంటారే, మీ సహాయం ఎల్లాంటిది? జాతీయ ప్రభుత్వ స్థాపనవల్ల మిత్రరాజ్యాల యుద్ధయత్నం ఎల్లా మారుతుంది?" అన్నది డెయిలీ వర్కర్ విలేఖరి మొదటి ప్రశ్న.

అందుకు గాంధిజీ ఇల్లా జవాబిచ్చారు.

"దీనికి వివరంగా సమాధానం చెప్పవలసివుంది. నా ప్రతిపాదనలకు ప్రాతిపదిక మిత్రరాజ్యాలకు నైతికంగా మద్దతు నివ్వడం. ఇప్పుడు అదివారికి కొరవగా వుంది."

అందుపై ఆ విలేఖరి నైతికంగా మద్దతు ఇవ్వడం అంటే అర్థమేమి టని గాంధిజీని తిరిగి ప్రశ్నింపగా, గాంధిజీ పై విధంగా జవాబు చెప్పినారు.

ఇండియాకు స్వాతంత్ర్యం

ప్ర: మీ మరతులకు పరిమితులకు లోబడి ఇండియాకు స్వాతంత్ర్యం ఇస్తే మిత్రరాజ్యాలు బావుకో గలిగేదేమిటి?

2 వ పేజీ చూడుడు



"మనగాంధీ మళ్లీ మన మధ్యకు వచ్చారు"

వర్ధాప్రజల ఆనందం

వార్ధా, ఆగస్టు 3 మహాత్ముడు ఇవాళ వుదయం తన "నగరికి" చేరాడు పొగలు జిమ్ముకూ బొంబాయి బండి ప్లాట్ఫారమునలోకి వచ్చేసరికి "గాంధీకిజై" "వందేమాతరం" "ఇంక్విలాబ్ జిందాబాద్" అనే కేకలు మిన్నుముట్టినయి. మన "సారథి" మళ్లీ మనమధ్యకు వస్తున్నాడనే ఆనందం ఎక్కడచూసినా తొంగిచూచింది. వేసికు వేలుప్రజలుఖద్దరువస్త్రధారులై మహాత్ముని తమమధ్యకు ఆహ్వానించడానికి కీరింతలు కొడుతూ వచ్చారు బాపూ జీ రైళ్లదిగుటంతోనే జానకి దేవి బజాజ్ మహాత్ముని నుదుట కుంకుమ తిలకము దిద్ది కంఠమున పూలమాలలు వేసెను. ఒకవచ్చిన జనం ఆనందానికి పట్టపగ్గాలు వుండేనా? మధ్యస్టేషన్లలో గాంధిజీ దర్శనంకోసం తండోపతండాలుగా జనంవస్తూ వచ్చారు. ప్రయాణం బాగానే కట్టుకున్నాను. ఫరవాలేదు అని గాంధీజీ కుశల ప్రశ్నకు సమాధానమిచ్చారు.

పూరేగింపు

జహూ రమ్యంగా అలంకరించబడిన రెండెడ్లబండిలో మహాత్ముడు, అనీసు మయ్యారు. గాంధీ చౌక్ దాకా వాలంటీర్లు గోడ్డు కీరుప్రక్కలా బారులుతీర్చారు. సేవాగ్రాంకు పోయేదారిలో గాంధీ బృందం బజాజ్ అతిథిగృహంలో కొంచెం విశ్రమించారు. గాంధీజీ ఈ గ్రామంవదలి సరిగా ఇవాళటికి రెండేళ్లు.

'పాకిస్థాన్ స్వయంసమర్థంగా వుండాలి'

గాంధిజీకి జిన్నాగారు నివేదించేవిషయం

సమాధానానికి రావడానికి జిన్నాగారు వీలైనంత త్యాగంచేస్తారు

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 2:

జిన్నాగారు యీసారి రవ జేదేని బొంబాయికి చేరవచ్చినట్లే తమతోకలిసి గాంధీజీ ఎప్పుడు మాట్లాడుటకు వీలవునో అతేదీని నిర్ణయించి గాంధీకికి తెలియజేస్తారు. ఉభయుల సమావేశం జరగేటంతవరకును పత్రికలుగాని ప్రముఖులుగాని యీ వ్యవహార విషయంలో వ్యాఖ్యానములు చేయకుండనీన్నీ ఆవేశపుట్టించుటకు ప్రయత్నించకుండనీన్నీ జిన్నాగారు యీలోపుగా ఒక విజ్ఞాపన ప్రకటించెదరని తెలుస్తోంది.

యావత్తు వ్యవహార కీలకము గాంధీజీ చేతులలోనే యున్నదని ముస్లింలీగనాయకులు అనుకొనుచున్నారు బాహారు తీర్మానంలో చెప్పబడిన ప్రకారంగా భారతదేశంలోని ముసల్మానులకు పాకిస్థాను సిద్ధింపజేయుని మిత్తమై ఎంతవరకు సమాధానపడుటకు సాధ్యమునో అంతవరకు సమాధానపడుటకు జిన్నాసిద్ధంగా ఉన్నాడు.

పాకిస్థాను అనగా జిన్నాగారి అభిప్రాయానుసారంగా ఏటువంటిది?

భారతదేశాన్ని రెండుభాగాలుగా విభజించాలి (1) మహమ్మదీయుల ఇండియా (2) హిందూస్థాన్. ఈవిధంగా విభజింపబడిన మహమ్మదీయ రాజ్యమను పాకిస్థాను రాజకీయముగాను, ఆర్థికముగాను, స్వయంసమర్థముగా ఉండాలి, పరిపాలనకు కావలసిన వ్యయములకు సరిపడిన ఆదాయము కలదై సుసంపన్నమై సుభిక్షమైయుండాలి. కాబట్టి బెంగాలురాష్ట్రంలోను, పంజాబు రాష్ట్రంలోను చేరిన కొన్ని ప్రాంతాలను విడదీసి పాకిస్థానుగా ఏర్పాటుచేసినంత మాత్రమున చాలదు. ఈ పాకిస్థాను అనే స్వతంత్రరాజ్యము తగినంత ఆర్థిక సంపదకలదై యుండుటకుగాను దానికి అత్యంత ముఖ్యంగా చేర్చవలసిన కొన్ని ప్రాంతములను కూడా చేర్చవలసియుంటుంది. అప్పుడిది నిజంగా స్వతంత్రరాజ్యము కాగలదు.

ఏ ప్రాంతములు పాకిస్థానులో చేరవలెననే విషయమును ఆ ప్రాంతంలో నివసించు ప్రజల అభిప్రాయాను సారంగా నిర్ణయించాలి. ప్రజలవోట్లు తీసికోవాలి. ఈ ప్రజాభిప్రాయ నిర్ణయము విషయములో ఆ ప్రాంతంలోని మహమ్మదీయుల వోట్లనే తీసికొని నిర్ణయించవలెనని జిన్నా కోరుచున్నాడు. మహమ్మదీయుల అభిప్రాయ నిర్ణయము మాత్రమే చేయుటకు అంగీకరించినయెడల ఆ విషయములో జిన్నా ఇక తగాదా చేయదలచుకోలేదు. ఆ ప్రాంతాలలోని ఇతర మతసంఘముల వారు స్వయంనిర్ణయావసరం లేదని జిన్నా వాదించుచున్నాడు. ఆ ప్రాంతాలలోని అన్ని మతసంఘముల వోట్లను గైకొనవలెనని రాజాజీ

2 వ పేజీ చూడుడు

కాస్టిగ్లియోన్ ఆక్రమణ

ఫ్లారెన్సు నైరుతిలో భీకరయుద్ధం

లండను, ఆగస్టు 2: బుధవారమునాటి మిత్రకార్యాలయప్రకటన యిలా దెలుపుతోంది.

ఫ్లారెన్సు నైరుతిలో అష్టమునీనకు చెందిన భారతీయదళము అతి ఉగ్రముగా పోరాడి ఆనగరానికి 3 మైళ్లలో నున్న కాస్టిగ్లియోన్ పట్టణమును ఆక్రమించెను. ఎగువపైబర్ లోయలో శత్రువు బలముగా నిరోధించినప్పటికి మనవారు కొన్ని ముఖ్య స్థానిక విజయములు పొందిరి. ఇతర స్థలాలలో పరాచర్యలు సాగుతోంది. కాస్టిగ్లియోన్ మిత్రవశమైనందున ఫ్లారెన్సుకు ముప్పు హెచ్చినది. రాయిటరు.

ఇంకా నిశ్చితాభిప్రాయానికి రాలేదు

చౌదరిగారికి గాంధీజీ సమాధానం

పూనా, ఆగస్టు 2: మతపరిష్కారం విషయమై తానింకా ఎట్టి నిశ్చితాభిప్రాయానికి రాలేదనీ, తనది సర్వమైన మార్గం కాదని నన్నుజెప్పకచ్చునని మనోరంజన్ చౌదరిగారికి మహాత్ముడు చెప్పాడు. పూనాలో వ్యవధిలేనందున డా॥ ముఖర్జీగారు, గాంధీగారిని చూడలేకపోయారు ఛటర్జీ, ముఖర్జీలు కలసి సేవాగ్రాంలో గాంధీజీని కలుసుకుంటారు.

అనతికాలంలోనే అంతిమవిజయం

'జర్మనీ పతనమైన కొద్దిరోజులకే జపాన్ పతనం'

చర్చిల్ విశ్వాసం

కామన్సులో బ్రిటిష్ ప్రధాని సమర సమీక్ష

లండన్, ఆగస్టు 2: హిట్లర్ ఓటమి, జపాన్ పతనానికి గల అంతరం ఒకప్పుడు తాను అనుకున్నదానికంటె చాల తక్కువగా వుండవచ్చునని నేడు యుద్ధసమీక్ష సందర్భమై కామన్సుసభలో బ్రిటిషు ప్రధానమంత్రి చర్చిల్ ప్రకటించెను. ఈ సంవత్సరాంతానికి ప్రాచ్యరంగంలో నౌకాబలం మరింత అధికంకాగలదని చెప్పెను. ఫ్రెంచిగడ్డపై దండయాత్ర ఇంతకంటె ముందు జరగివుండడం అసాధ్యమని తన అభిప్రాయమైనట్లు తెలియజేసెను. నార్మండినుండి అప్పుడే శుభవార్తలు వచ్చినవనెను. ముఖ్య రైల్వే కేంద్రమయిన రెన్స్ ప్రాంతాన్ని అమెరికన్ ప్రగమసైన్యం సమీపిస్తున్నదని తెలిపెనని చెప్పెను.

ఇటలీరంగం విషయమై ఆయన ఇట్లనెను: "ఇటలీలో పరిస్థితి చాలఅనుకూలంగా వున్నది. వేసవిలో ఆకురాలు కాలంలో వేగంగా జనరల్ అలెగ్జాండర్ సైన్యాలను నడిపిస్తాడు విశ్వసించగలము."

రష్యాను గురించి చర్చిల్ ఇట్లనెను: "రష్యాతో మన 20 ఏండ్ల ఒడంబడిక యథారూప అభివృద్ధికి, శాంతిభద్రతల రక్షణకు అమితంగా తోడ్పడగలదని నా దృఢ విశ్వాసం"

యుద్ధ బహుశా ఆఖరు ఘట్టంలోకి వచ్చిందని చర్చిలు చెప్పెను.

రెక్కల బాంబుల పీడ

రెక్కల బాంబుల పీడనుగూర్చి బ్రిటిష్ ప్రధానమంత్రి ఇట్లనెను: "మొత్తం 5,840 రెక్కల బాంబులు ప్రత్యక్షమైనవి. 4,735 మంది పౌరులు మరణించారు. 14,001 మంది గాయపడ్డారు. 17,000 ఇండ్లు పూర్తిగా ధ్వంసమైనవి. 8,00,000 ఇండ్లు దెబ్బతిని పెడిపోయినవి." వీటిని ఎదుర్కొనడంలో, లేనిపోని ఆశలు కలిగించకూడదు గాని, పరిస్థితులను పరిశీలించగా, విజయం త్వరలోనే సాధ్యమని చెప్పకపోవలసిన అగత్యపడ

4 వ పేజీ చూడుడు

మణిపూరులో పురోగమనం

మిట్కినాలో భీకరపోరాటం

క్యాండి, ఆగస్టు 2: ఆగ్నేయ ఆసియా యుద్ధకార్యాలయ ప్రకటన యిలా దెలుపుతోంది. మిట్కినాలో జైనాదళాలు దక్షిణభాగమందు రైల్వే యార్డులలో తీవ్రంగాపోరాడి కొంత పురోగమించినవి. పశ్చిమములోనున్న జైనీయులు ఉత్తరానగల అమోకనులుకూడా యీ పట్టణంలో కొంతముందుకు వెళ్లారు. మూడు వైపుల నుండి దాడులు సాగిస్తున్న జైనా అమెరికా దళాలవత్తిడిచేత శత్రువుకు ముప్పు హెచ్చుతోంది.

టాంగ్లి పశ్చిమాన వాయవ్యాన 8 వ భారతీయదళము చురుకుగా పహారా చర్యలు కొనసాగించెను.

మణిపూరు కొండలలో ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికి 14 వ సేనటాము వైపునకూ టిడ్డింరస్తామీదను కొంత పురోభివృద్ధి గాంచెను. టాము వాయవ్యాన 8 మైళ్లలో శత్రువు బలమైన శిబిరముగానుండి బగట్ట మనవశమైనది. శత్రుసేనలు అక్కడనుండి తొందరగా పారిపోయినవి. వారు అనేకశవాలను వదిలివెళ్లారు. టిడ్డిరస్తాన చురాచందూరు దక్షిణంగా మనవారు మరికొంత పురోగమించారు.

బాల్టిక్ లో తీవ్రపోరాటం

తూర్పుప్రస్యానుంచి అదనపు నాజీసేనలు

మాస్కో, ఆగస్టు 2: "వార్సా కు తూర్పుగా జర్మనురక్షణ శ్రేణియంతా శిథిలమైపోయే స్థితికివచ్చి ఉంది. రష్యనులు బియాలిస్టాక్ నైరుతిగా కొత్తగా దాడి సాగిస్తూ విస్తారమైన రంగములో బుగ్గనదిని చేరియున్నారు. జర్మన్ అదనపుసహాయ బలాలు అంతులేకుండా తూర్పు ప్రస్యానుండివచ్చి ఎర్రసైన్యాన్ని ఎదిరిస్తున్నాయి. ఆగస్టోకాలువ పొడుగునా అతి భీకర సంగ్రామాలు సాగుతున్నాయి." అని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు:

బాల్టిక్ రాజ్యాలను జర్మనులు ఖాళీ చేస్తున్నారు

స్టాక్ హోం, ఆగస్టు 2: జర్మనులు బాల్టిక్ దేశాలను ఖాళీచేసి సముద్రం మార్గాన జర్మన్ బాల్టిక్ రేవులు చేరుకొంటున్నారని సహజంగా విశ్వసనీయమైన వర్గాల నుండి యిక్కడికి వార్తలు అందినవి. ఎస్టోనియాయందలి ఒకరేవు నుండి జర్మను సైన్యాలు ప్రజలు ఖాళీచేయబడ్డారని ఎంచబడుతోంది.

సోవియటు ప్రకటన

మాస్కో, ఆగస్టు 2: సోవియటు ప్రకటన యిలా దెలిపెను. రెజెక్నె పశ్చిమాన వారాన్లనే అను పట్టణం మనవశమైనది. కోవ్నోకు ఉత్తరాన మనసేనలు సోవియటు లిటువేనియా జిల్లాప్రధాన స్థలమైన కెడైన్యాను వందజనావాసములను ఆక్రమించుకొనెను.

మరియాంపోల్ వాయవ్యాన దక్షిణాన వోల్కోవిస్కు కొల్వారియా పట్టణాలు రష్యనుల స్వాధీనమైనవి. ఈ వోల్కోవిస్కు పట్టణం జర్మను సరిహద్దుకు 12 మైళ్లలో ఇంటర్సర్గుసపోయే ప్రధాన మార్గంలోఉంది. ఇంటర్సర్గులో పనక్ మీట్లకు ప్రధాన కార్యాలయం ఉండెను.



ఉపాధ్యాయులు కావలెను

గుడివాడ తాలూకా, యలకుర్రు లోని శ్యామలా ఫ్రీ హైయర్ యెలిమెంటరీ స్కూలుకు నెలకు రు 20-0 0 చొ॥న యిద్దరు సెకండ్‌గ్రేడు టీచర్లు కావలెను. భాషయు ఉద్యోగము, వసతి గృహము లు ఏర్పాటుచేయబడును. వివరములకు దిగువ అడ్రసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

కాశీనాథుని సాంబశివరావు,
మానేజరు, శ్యామలా ఫ్రీ హైయర్ యెలిమెంటరీ స్కూలు,
యలకుర్రు, గుడివాడ తాలూకా.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

బెల్లం సరఫరా

యం. అండ్ యస్. యం. రైల్వే గ్రెయిన్ షాపులకు 1944 ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలలో చెరుకు బెల్లము సరఫరా చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకముదారుచే తీసికొనబడును.

2. మొత్తము కావలసినది 1,500 ల ఇంపీరియల్ మణుగులు ఈ క్రింద తెల్పినట్లు కావలెను:—

రాయపురంవద్ద స్టాపుడిపోకు 900 మణుగులు.
బళ్లారివద్ద స్టాపుడిపోకు 300 మణుగులు.
బెజవాడవద్ద స్టాపుడిపోకు 300 మణుగులు.

ఇంతకు సమానమగు మొత్తము పైన తెల్పిన మూడునెలలకు రాయపురం స్టాపుడిపోకు 300 మణుగుల చొప్పునను, బళ్లారి స్టాపుడిపోకు 100 మణుగుల చొప్పునను బెజవాడ స్టాపుడిపోకు 100 మణుగుల చొప్పునను ప్రతినెల డెలివరీ కావలెను.

ఈ వేరువేరు స్టాపుడిపోలకు సరఫరాకు ఆర్డర్లు ఈ క్రింద చూపిన సివిల్ జిల్లాలనుంచి యుండవలెను:—

సప్లయిచేయవలసినది.	ఆఫరు రావలసిన జిల్లా.
రాయపురం స్టాపుడిపోకు	చిత్తూరు
బళ్లారి స్టాపుడిపోకు	బళ్లారి
బెజవాడ స్టాపుడిపోకు	తూర్పు గోదావరి లేక విశాఖపట్టణము.

3. బెల్లము తడిగా ఉండకూడదు. పరిశుభ్రముగను, మిక్కిలి నాణ్యమైనదిగను నుండవలెను. కొలేపను మూడునెలలమీదను వర్తించునదిగను, రాయపురం, బెజవాడ లేక బళ్లారి రైల్వేస్టాపు డిపోవద్ద ఫ్రీ డెలివరీ ఇచ్చునట్లును, అమ్మకపుపన్ను కలుపుకుని వీశె లేదా 33 పౌన్లయానిటుకు ఇవ్వవలెను.

4. సరఫరాచేయదలచిన బెల్లముయొక్క నాణ్యమును తెలుపుటకుగాను కనీసము 2 పౌన్ల తూకముగల బెల్లము మచ్చు టెండరు ముగియు తేదీలోపున ఈ క్రింది సంతకముదారునకు చేరునట్లు పంపవలెను. టెండర్లు ది 12-8-1944 శనివారం ముగింపబడును.

5. సరాసరి క్రింద యం. అండ్ యస్. యం. రైల్వే చేయూస్టరు, అండ్ కాషియరు (పార్కుటౌన్, మద్రాసు) వద్దకు 250 లు చెల్లించి వారి ఆఫీసు రసీదు ప్రతి టెండరుతోను పంపవలెను. ఈసొమ్ము తిరిగి వాపసు చేయబడును.

6. టెండర్లు ది 14-8-1944 న తెరువబడును. గెలుపొందిన టెండరు దారు కంట్రాక్టు సక్రమముగా నిర్వర్తించుటకు హామీగా రు 500 ల విలువకు సెక్యూరిటీ ఇవ్వవలెను.

ఈ క్రింది సంతకముదారు కనీస పు టెండరుగాని, ఏ టెండరుగాని అంగీకరించుటకు బద్ధుడుకాడు.

పార్కుటౌన్, మద్రాసు. ది 4-8-44. | ఫుడ్ కంట్రోలరు.

హోమోపతి పరీక్షలు

మా కాలేజీలో హోమోపతివైద్యము నేర్పబడును. వైద్యేటుగా చదివి పరీక్షకు కట్టవచ్చును. పూర్తి వివరములకు 4 అణాలు తపాలుచీటి పంపుడు.

హోమోపతి మెడికల్ కాలేజి,
కింతాడకోటపాడు పోస్టు,
చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా.

ఉచితము

గాఢంగా నిద్ర పట్టుటకు

అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెస్టన్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మెలకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి. ఇది హానీ చేయదు.

"వెస్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు పంపబడును. వెస్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు.

8 (2-69)

AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

ప్రకటన

4 వ తేదీ శుక్రవారం శ్రావణ పూర్ణిమ యగుటచే మా కార్యాలయమునకు సెలవు. అందుచే 5-వ తేది గల ఆంధ్రపత్రిక వెలువడదు.

మేనేజరు.

గంటల పంచాంగం

తారణ సం॥ శ్రావణ శు॥ పూర్ణిమ
1944 సం॥ ఆగస్టు 4 శుక్రవారం

పూ॥ సా 7-17 శ్రవ రా 3-30 వర్జ్యం ఉ॥ 8-22 మొ 9-58 కు.

బు॥ ప్రథమ ఆగస్టు 5 శనివారం. — శ్ర ప్రసా 5-7 ధని రా 2-2 వర్జ్యం ఉ 7-17 మొ 8.47 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ శ్రావణ శు॥ పూర్ణిమ
శుక్రవారము

సమరసమీక్ష

అభ్యుదయంలో సహనమే విధంగానో, ఆపత్తులో అదే విధంగా ధైర్యం అవసరం. బ్రిటనును ఆపదలు చుట్టుముట్టినప్పుడు, సంగ్రామ పరిస్థితులు భయావహంగాను, భవిష్యత్తు అంధకారంగాను తోచినప్పుడు, బ్రిటిషు ప్రధాని చర్చిల్ విజయోత్సాహాన్ని పురికొల్పే మహోపన్యాసాలు ఇదివరకనేకంచేశాడు. ప్రస్తుతం వివిధరంగాలలో సమరగతి మిత్రరాజ్యాలకు శుభావహంగాను, భవిష్యత్తు ఆశాజనకంగాను తోచడంచేత బ్రిటిషు ప్రధాని కొంత నిగ్రహంతోను, సిరాడంబరంగాను ప్రసంగించడం సహజం.

చర్చిల్ మొదటినుంచీ ఐరోపా యుద్ధానికే ఎక్కువ ప్రాముఖ్యమిస్తూ వచ్చాడు. మిత్రులు యావద్బలంతోటి ముందు నాజీలనోడించి, అటుపిమ్మట నే జపాను పనిపట్టవలెనని ఆతనిమతం. మిత్రరాజ్యాలలోనే కొందరికీ వైఖరి నచ్చక పోయినప్పటికీ బ్రిటిషు ప్రధాని మాత్రం తన మతాన్ని ఎన్నడూ మార్చుకున్నవాడుకాదు. యుద్ధం ఎంత దీర్ఘకాలం జరగవలసివచ్చినా, మొదట జర్మనీ నోడించి, పుమ్మడి బలంతో పిమ్మట జపాను ఉక్కడగించుటి ధానాన్నే అమెరికా బ్రిటను లవలంబిస్తూవచ్చినవి. అజేయములుగ పరిగణింపబడుతూ వచ్చిన నాజీసేనా వాహినులను తమ మాతృభూమినుంచి తరిమివేసి, ప్రవహించ జాలినంతకంటెవేగంగా రష్యా జర్మనీ పైకి కమ్ముకొని రాగలగడం చేతనూ, తలవని తలంపుగా జర్మనీలో సంభవించిన అంతఃకలహాలు హిట్లరు పతనానికి ప్రారంభదశను సూచించడం చేతనూ, ఇదివర కనుకొనిన దానికి ముందుగనే ఐరోపా యుద్ధం పరిసమాప్తి చెందటంలో ఆశ్చర్యం వుండనక్కరలేదు. అంతేగాక, దినదిన ప్రవర్ధమాన మవుతూ వున్న అమెరికాయొక్క ఆయుధబలాన్ని బట్టి ఆలోచించినప్పటికన్నీ, బర్మా, పసిఫిక్కు రంగాలలో ఇటీవల జపానుయొక్క నిస్సహాయస్థితిని యోచించినప్పటికిన్నీ, జర్మనీ వోడింపబడ్డతర్వాత జపాను పరాజయానికి ఎక్కువకాల విలంబ మనవసరమేనని చర్చిలుకు విశ్వాసం బలపడటం కూడా సహజమే.

చర్చిల్ చెప్పినట్టు రణవ్యూహ రచనలో హిట్లరు వేసిన తప్పటెత్తులు రష్యనులకు కొంత ఉపకరించివుండవచ్చునుగాని, రష్యాకు లభించిన అఖండ విజయ పరంపర యావత్తూ రష్యను యోధుల బల పరాక్రమాల వల్లనూ, అసమానమైన త్యాగసంపదవల్లను సాధించబడిందే అని అంగీకరించక తప్పదు. పోలెండులో నేడు సాగుతూ వున్న రష్యన్ పురోగమనం వల్ల ఫిన్‌లెండులోనూ, బాల్టికు లోనూవుండే జర్మను సైన్యాలకు స్టాలిన్ గ్రాడులో పట్టిన గతి పట్టిననూ పట్టవచ్చు. ఇకముందు కూడా ఇదే వేగంతో జరిగి సట్టయితే రష్యనులు జర్మను గడ్డపై యుద్ధం సాగించటానికి ఎంతోకాలం పట్టదు. హిమ్లరు, గెబెల్సులను పెద్దజేసి, అధికారం యావత్తూ వారి చేతులలో పెట్టి, జర్మనీలోని యుద్ధ పరిస్థితులను మరింత కట్టుదిట్టం చేయటానికి హిట్లరు ప్రయత్నిస్తున్న మాట వాస్తవమే. ఏనప్పటికీ ఒకవైపున రష్యను విజయోద్ధతితోబాటు, రెండవవైపున అమెరికా బ్రిటనులు జర్మనీవైకి కవిసి రాగలిగినప్పుడు జర్మనులు తమ అసహాయస్థితిని గ్రహించి, హిట్లరును నిగ్రహించి అయినా, మిత్రులకు శరణనక తప్పదు.

ఈ సందర్భంలో టర్కీయొక్క వైఖరి కూడ మిత్రులకు చాల అనుకూలంగా పరిణమించింది. టర్కీ జర్మనీతో రాజకీయ, ఆర్థిక సంబంధాన్ని తెగతెంపులు చేసుకున్నట్టు టర్కీ ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఇంతమాత్రంచేత టర్కీ యుద్ధంలో ప్రవేశించినట్టు కాదనీ, తాము యుద్ధంలో చేరటంగానీ చేరకపోవటంగానీ జర్మనీ అవలంబించే వైఖరిపైన ఆధారపడివుంటుందనీ టర్కీ ప్రధానమంత్రి సారాజాగ్లు ప్రకటించాడు. టర్కీ తనతో సంబంధం తెగగొట్టుకోకుండా కడపటి నిమిషంవరకూ జర్మనీ తంటాలు పడటం చేతనే జర్మనీ కిది ఎంతటి ముప్పో గ్రహించవచ్చు. మొట్టమొదటినుండి టర్కీ తన తాటస్థ్యాన్ని కాపాడుకోటానికే ప్రయత్నించింది. యుద్ధ పరిస్థితి మిత్రులకు అనుకూలంగా మారడంతో టర్కీ తన పద్ధతి నీ విధంగా మార్చుకోటంలో వింతలేదు. టర్కీపై ఆగ్రహించి, టర్కీ పైన చెయ్యి చేసుకోటానికి హిట్లరు సాహసిస్తే ఇంకా త్వరలోనే యుద్ధం తేలిపోవచ్చు.

టర్కీ నిర్ణయం

జర్మను ప్రకటన

లండన్, ఆగస్టు 2: జర్మను ప్రభుత్వం బుధవారం రాత్రి యిటు ప్రకటించింది:- టర్కీ తన స్వాతంత్ర్యానికి పునాదయినటువంటి తాటస్థ్యమును జర్మనీతో సఖ్యతను విడచెను. జర్మనీ - టర్కీ మైత్రి సంధికూడా రద్దుచేసెను. రీచిప్రభుత్వ కాన్సులేటులను నర్లక్ష్యం చేసి ఇంగ్లాండు అమెరికా రష్యాల ఒత్తిడివల్ల తనస్వేచ్ఛను పోగొట్టుకొనేమార్గము అనుసరించెను. ఇచటనున్న టర్కీ ప్రతినిధి కార్యాలయం పనిముగిసిందనియు, వెంటనే జర్మనీవదలి పోవలెననియు అచటి ఉద్యోగులకు తెలుపబడెను.

వాన్ పేపనుగారి ఒర్లిను ప్రయాణం

లండన్, ఆగస్టు 2: టర్కీలో జర్మని రాయబారిగనున్న వాన్ పేపనుగారు నేటి దినం విమానంపై బర్లినుకు ప్రయాణమైరి. జర్మనీలోని టర్కీ రాయబారి నేటి దినమే బర్లినునుండి టర్కీకి ప్రయాణమయ్యెదరు.

కీ॥ శే॥ హార్డింజి ప్రభువు

లండన్, ఆగస్టు 2: వెనుక ఇండియాలో వైస్రాయిగానుండిన హార్డింజి ప్రభువు (186 ఏండు) కెంటులో ఆతని గృహమందు యీదినం చనిపోయెను. రాయిటరు.

టెస్సీ: అమెరికన్ ఆక్రమణ

బ్రిట్టానీకొరకు తీవ్రయుద్ధం

లండను, ఆగస్టు 2: బ్రిటిష్ సేనలు ఫ్రాన్సులో కొనాముంటు కు దిగువను 12 మైళ్లు ముందుకు చొచ్చుకొనిపోయినవి. విల్లీర్సబొకేకిన్నీ, కెయిరుకున్నూ మధ్య గోమెలు సేనాని తన జర్మను సేనలను నడిపించిపోరాడునని యూహించుచున్నారు.

అమెరికనుసేనలు ఫ్రాన్సులోని కొన్ని ప్రాంతాలలో నిరాఘాటంగా ముందుకు పోవుచున్నవి. ఈ అమెరికనుసేన ధనురాకారంగా విస్తరిస్తోంది. కొంతసేన బ్రిటనీలోనికి చొచ్చుకొనిపోవుచున్నది. మరికొంత అమెరికనుసేన అవ్రాంచెస్‌కు దక్షిణంగా ముందుకు చొచ్చుకొనిపోతోంది. మిగిలిన అమెరికనుసేన మరింత తూర్పుగా పురోగమించుచున్నది. కొన్నిచోట్ల యీ అమెరికనుసేన మాడుమైళ్లు ముందుకు పోగల్గెను. విల్లీమూకు తూర్పుగాను దక్షిణంగాను అమెరికనుసేన ముందుకు పోగల్గెను. టెస్సీ అనే గ్రామమును అమెరికను సేన పట్టుకొన్నది. విల్లీమూ అను పట్టణము గ్రాన్విల్లీకి తూర్పుగా 17½ మైళ్ల దూరంలో ఉన్నది

పొంటోర్సను అను ప్రదేశము బ్రిటనీలో పోరాడుచున్న అమెరికను సేనల వశమయ్యెను. యిది అనేక రస్తాలకు జంక్షనుగా నున్నది.

అవ్రాంచెస్‌కు ఆగ్నేయంగా 8 మైళ్ల దూరంలో ఉన్న మాంటుగాతీరు వద్ద ఉన్న డూయీ నదీతీరమునకు అమెరికను సేన చేరింది.

సెయింట్లోరు దక్షిణంగాఉన్న ప్రదేశంలో అమెరికనుసేనలు తీవ్రంగా పోరాడుతున్నవి. అచట రెండు జర్మను టాంకు దళములు ప్రతిఘటిస్తున్నాయి అమెరికనుల పెద్ద బాంబర్లు నిన్న జరిపిన విమానదాడిలో 14 వంతెనలమీద బాంబులువేసెను. ఈ వంతెనలు నైరు నదిమీదను, సీసెన్ నదిమీదను కలవు. కెయిరుకు ఆగ్నేయంగా ఉన్న ఒక పెద్ద మందుసామగ్రి కొఠాయిమీద బాంబులువేయగా అది ప్రేలి ధ్వంసమైనది.

బ్రిటనీలో సీ. యుద్ధము తీవ్రంగా యిప్పుడు జరుగుచున్నది. విల్లీమూలోని విభులలో తీవ్రపోరాటం జరుగుతూ ఉన్నది. అందువల్ల ఆ పట్టణమింకను అమెరికను సేనల వశమైనదని నిర్ధారణగా చెప్పలేము. విల్లీమూకుపోయే రస్తామాత్రం మిత్రసేనల వశమునదే యున్నది.

కొమాంటుకు దక్షిణంగా 13 మైళ్లు ముందంజవేసిన మిత్రసేనలు 6 గ్రామాలను వశపరచుకొన్నవి.

జర్మను ప్రకటన

జర్మను వార్తాసంఘ మిట్లు ప్రకటించుచున్నది:—

టెస్సీ-విల్లీమ్యూ ప్రాంతంలో అమెరికను సేనలు నెమకకు తరిమివేయబడుచున్నవి అవ్రాంచెస్‌కు తూర్పుగాను దక్షిణంగాను తీవ్రయుద్ధం జరుగుతోంది.

సెలూనదిని అమెరికనుసేనలు అనేక చోట్ల దాటినవి. అనేకవంతెనలను అమెరికనులు ఆక్రమించారు.

కొమాంటుకు దక్షిణంగా పోరాడుచున్న మిత్రసేనలు జయప్రదంగా ముందంజవేసి ప్యారిసు నగరానికి పోయే రస్తామీదకుచేరి పురోగమనము చేయుచున్నవి. బ్రిటిషుసేనలు ఎస్ట్రీ అనే గ్రామమును ఆక్రమించాయి. అండిప్రాంతేను అనే ప్రాంతంలో పోరాటం జరుగుతోంది. విల్లీర్సు బోకేకికి వాయవ్యంగా బ్రిటిషు సేనలు పోరాడుచున్నవి.

వికీ గ్రామమును మిత్రసేనలు చేరినవి. నిరీగ్రాము పీఠములలో పోరాటం జరుగుతోంది. ఎస్ట్రీ అనే గ్రామం ఆక్రమింపబడినది. కెయిను ప్రాంతంలో తీవ్రపోరాటం జరుగుతోంది.

క్షామవిచారణ సంఘ కార్యక్రమం

ఆగస్టు 9 ఆరంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 1: క్షామ విచారణ సంఘం 1944 ఆగస్టు 9 వ తేదీన పని ప్రారంభిస్తుందని ఒక అధికార ప్రకటన తెలియజేస్తున్నది. పదవతేదీన ఢిల్లీలో బయలుదేరి, 11 వ తేదీన సంఘం కలకత్తా చేరుకుంటుంది. బెంగాల్‌లో ఒక నెలరోజులు మకాం వేస్తుంది. బంగాళాన్ని గూర్చి సంఘానికి ఏవైనా సంగతులు తెలియజేయదలచుకున్నవారు ఆగస్టు 15 వ తేదీలోగా తెల్పవలెను. బెంగాల్‌లో వుండగా, సంఘకార్యాలయం 59 బాలీగంజ్ సర్కులర్ రోడ్, కలకత్తా. (అ. ప్రె.)

బందరు వర్తకుల హర్తాలు

బందరు, ఆగస్టు 3: అధికభాగాల ఆర్డినెన్సుక్రింద నిన్నటిదినం స్పెషలు మాజిస్ట్రేటుగారు స్థానిక వర్తకులు ముప్పురకు కారాగారవాస శిక్షలు విధించుటచే నిన్న సాయంకాలము, నేటిదినము ఘాన్సీ సరకులు, వ్రాతపరికరములు విక్రయించు వర్తకులందరు అంగళ్లను మూసివైచి హర తాల్ జరిపిరి. స్వ. వి.

ఫిన్లాండు అధ్యక్షుని రాజీనామా

స్టాక్‌హోము, ఆగస్టు 2: ఫిన్లాండుఅధ్యక్షుడు రైట్రీగారు రాజీనామా నిచ్చారనీ స్టాక్‌హార్మల్ మానర్హీముగారు అధ్యక్షపదవికి నియమింపబడ్డారనీ హెల్సింకీనుండి అధికారరీత్యా వార్త తెలిసింది. కొత్త అధ్యక్షుడు ఆచారం ప్రకారం ఎన్నుకోబడక నియమింపబడ్డాడు. మానర్హీముగారు అధ్యక్షుడుగా ఉండాలని యం. లిఖోమీస్ గారు ఫీనిష్ పార్లమెంటులో ప్రతిపాదించారు. అధ్యక్షుడియొక్క ఎక్కువ కార్యభారాలు లిఖోమీస్‌గారికి ఒప్పగించాలనికూడా ప్రతిపాదన సూచించెను.

ఫిన్లాండు బహుశా సంధి ఆర్థించవచ్చు

లండన్, ఆగస్టు 1: రాయిటరు రాజకీయవిలేఖరి యిలా వ్రాస్తున్నాడు:—

ఫిన్లాండుకు ఇపుడు బుద్ధివచ్చిందనిన్నీ వెంటనే సంధిచేసుకోవాలనే ఆశ ఆజేశానికి యున్నదనీ హెల్సింకీనుండి వార్తలు వెలువడుచున్నవి. రష్యాతో సంధి బేరము చేయగల సమర్థుడు ఫిన్లాండులో మానర్హీముగారొక్కరే యని పెంచబడుతోంది. కొత్తప్రభుత్వం యీ కార్యాన్ని తలపెట్టవచ్చు. టర్కీతో సంబంధము తెగతెంపులయ్యే సమయమునే యీ వార్తనుకూడా జర్మనీ వినవలసివచ్చుట అసంభవము కాకముగాక ఏమనవచ్చు.

ఖాళీచేస్తున్నారు

స్టాక్‌హోము, ఆగస్టు 2: దక్షిణ ఫిన్లాండునుండి జర్మనుసేనలు ఖాళీచేస్తున్నాయని యిక్కడి వార్తలు అందినవి. ఈ వార్తలు ధ్రువపడలేదు. జర్మను సేనలు తూర్పు ప్రస్యాకు పంపబడుచున్నట్లు తెలుపబడుచున్నది. రాయిటరు

గాంధి-జిన్నా

(1-వ పేజి తరువాయి)

సూచించిన మరుపద్ధతిని జిన్నా ఆమోదింపడు

భారతదేశానికి స్వపరిపాలనాధికారం లభించేలోపుగా, తాత్కాలికంగా యీ యుద్ధం జరిగేటంతకాలం, ఉండవలసిన జాతీయ ప్రభుత్వవర్గ విషయంలో క్రిప్సు సూచించిన వానికంటె ఎక్కువ వ్యవహారశాఖాధికారమును వైస్రాయికి వశపరచుటకు గాంధీజీ ఒప్పుకొన్నాడు. గాంధీజీ నిర్ణయించిన 7 మరతుల పద్ధతిని అనుసరించి కాంగ్రెసు ప్రతినిధులనూ ముస్లింలీగు ప్రతినిధులనూ కలిసిన ఢిల్లీ ప్రభుత్వ మంత్రివర్గ మొకటి యేర్పడితే యీ జాతీయ ప్రభుత్వవర్గము అధికారం చలాయించదగిన వ్యవహారశాఖలు విశేషించి యేమిన్ని వుండవు కనక గాంధీ-జిన్నా ఒడంబడిక కుదిరిన పిమ్మట ఏయే వ్యవహార శాఖాధికారములు తమకు యిస్తే జాతీయ ప్రభుత్వవర్గములో చేరి పనిచేయుటకు ముస్లింలీగును కాంగ్రెసును అంగీకరించగలవో ఆ విషయమై బ్రిటిష్ వారితో బేరమాడే పనిని జిన్నాగారికి ఒప్పగించవలసి వస్తుంది. జిన్నాగారు బేరమాడిన పిమ్మట, గాంధీజీ వదలుకొనుటకు ఒప్పుకొన్న అధికారములనుకొన్నింటిని జిన్నాగారు రాబట్టుకొని జాతీయ ప్రభుత్వవర్గమునకు శిక్షయ్యేటట్లు జేయగల్గుదురు. కొత్తగా ఏర్పడే జాతీయప్రభుత్వవర్గము ఛీఫ్ శాసనసభ్యులకు జవాబుదారులై బాధ్యులై యుండవలెనే పద్ధతిని ముస్లింలీగు ఆమోదించుటలేదు. ఇంతవరకున్నూ తన కార్యవర్గ సభ్యుల నిర్ణయములను వైస్రాయి యింతవరకెప్పుడును త్రోసివేయలేదు గనక, కాంగ్రెసు-లీగు ప్రతినిధులు గల జాతీయప్రభుత్వ కార్యవర్గ మేర్పడినప్పుడుకూడా అటి కార్యవర్గ నిర్ణయములను వైస్రాయి త్రోసివేయుననుటకు అవకాశములుకూడా ఎక్కువగా ఉండవు. కాబట్టి ప్రస్తుతము ఏ పద్ధతిగా వైస్రాయి కార్యవర్గము వ్యవహరిస్తున్నదో ఆ పద్ధతిగానే, కాంగ్రెసు లీగు ప్రతినిధులుగల జాతీయ ప్రభుత్వవర్గము కూడా వ్యవహరించవలె నని ముస్లింలీగు సభ్యులు కోరుచున్నారు.

సమాధుల సందర్శనం

పూనా, ఆగస్టు 2: సేవాగ్రామ్ పోయేముందు గాంధీజీ కస్తూరిబాయి, మహాదేవ దేశాయిల సమాధుల సందర్శించి మరీ వెళ్లారు. సమాధులపై పుష్పాలు వేశారు. ప్రార్థనగీతాలు పఠించారు.

కల్యాణ్‌లో మహాత్ముడు

కల్యాణ్, ఆగస్టు 2: మధ్యాహ్నం ఇక్కడ దిగిన మహాత్ముడు సాయంత్రం నాగపూర్ మెయిల్లో వార్ధా వెళ్లాడు. డా॥ జీవరాజ్ మెహతాగారు వెంటవున్నారు. డా॥ గిల్డర్ శ్రీ వి. జి. ఖేర్ మున్నగు కాంగ్రెసువారు చాలమంది మహాత్ముని సాగనంపటానికి వచ్చారు. పూనానుంచి అంబర్‌నాథ్ స్టేషనుదాకా ప్యాసెంజరులోవచ్చి కల్యాణ్‌కు కారులో వచ్చారు. గాంధీజీ దర్శనంకోసం చాలా జనసమూహం కూడింది. ఆయన్ను స్టేషనుకు తీసుకురావటం కష్టమైంది. ఆయన్ను మూడోతరగతి పెట్టెలో ఎక్కించారు.

ఆంధ్రకాంగ్రెసు శాసన సభ్యుల సమావేశం

గంటూరు కలెక్టరుగారి నిషేధపు టుత్తరువు

గుంటూరు, ఆగస్టు 3: నేటి దినం మధ్యాహ్నం గుంటూరులో సమావేశమునకు ఏర్పాటు చేయబడిన ఆంధ్రకాంగ్రెసు శాసనసభ్యుల సమావేశాన్ని నిషేధిస్తూ గుంటూరుజిల్లా మాజిస్ట్రేటుగారు దేశరక్షణ చట్టంక్రింద ఉత్తరువులను ప్రకటించి ఉత్తరవు ప్రతులను శ్రీయుతులు కొండ వెంకటప్పయ్య, వి. వి. పున్నారావుగార్లకు జారీచేసిరి.

సమావేశము కానున్న శాసనసభ్యులు గాంధిమహాత్ముని నాయకత్వంపట్ల సంపూర్ణ విశ్వాసం ప్రకటిస్తు హిందు, ముస్లిం ఐక్యతకై తీర్మానంచేయబడిన ప్రణాళికను బలపరస్తు, రాజ్యాంగ సమస్యగూర్చి ఇటీవల గాంధిగారు గావించిన ప్రకటనలను ఆమోదించుచు ఒక ప్రకటనపై సంతకములుచేసిరి. (స్వ. వి.)

చీరాలలో బియ్యంలేవు

ఫ్యాక్టరీలు పనిచేయడము లేదు

చీరాల, ఆగస్టు 2: చీరాల పేరాలలో బియ్యం దొరకక ప్రజలు మొన్నటినుండి చాలా అవస్థపడుచున్నారు. ఫ్యాక్టరీలన్నియు పనిచేయక మూతపేయబడినవి. బకటి రెండు మిల్లులలో బియ్యం కొద్దిగా ఉన్నవిగాని అవి చాలడములేదు. స్థానికాధికారులు మిల్లువారితో సంప్రదించుచున్నారు.

కీ॥ శే॥ బొమ్మదేవర వెంకటలక్ష్మి నరసాయమ్మగారు

బందరు, ఆగస్టు 3: దక్షిణ నెల్లూరు ఎస్టేటు జమీందారు శ్రీ వెంకట భాస్యకార్లురావు నాయుడుగారితల్లి శ్రీమతి బొమ్మదేవర వెంకటలక్ష్మి నరసాయమ్మరావుగారు నిన్నటిదినం ఏలూరులో కాలధర్మమొందిరి. నిన్నరాత్రి వారిశవం బందరుకు తీసికొని రాబడెను. గొప్పఊరేగింపు బాణాసేమకు జరిగినపిమ్మట అంత్యక్రియలు జరుపబడెను. మరణించునరికి ఆమెవయస్సు 45 సంవత్సరములు. స్వ. వి.

పబ్లికు సర్వీసు కమిషను

నారాయణస్వామి పిళ్లెగారు క్రొత్తసభ్యులు

మదరాసు, ఆగస్టు 3: సర్ జాను హోలుగారు 1945 ఏప్రిలు 1 నుండి యికో 2 సంలు మద్రాస్ పబ్లికు సర్వీసుకమిషను అధ్యక్షులుగ నుండునట్లు గవర్నరుగారు (స్వయంగా) ఉత్తరువులిచ్చిరి.

సర్వీసు కమిషను సభ్యులగు డి. బ. టి. అనంతాచార్యగారు విరమించిన పిమ్మట వారిస్థానే డి. బ. టి. ఎ నారాయణస్వామిపిళ్లెగారు, హిందూ ధర్మాదాయముల బోర్డు అధ్యక్షులు 5 సంలవరకు నియమింపబడిరి. వీరు బహుశ డిశెంబరులో క్రొత్తపనిలో చేరుదురు.

మాచర్ల పంచాయతీబోర్డు

గుంటూరుజిల్లాలో మాచర్ల పంచాయతీ బోర్డు అధ్యక్షుని ప్రభుత్వంవారు ఆ ఉద్యోగంనుండి తొలగించిరి.

ఆంధ్రబియ్యంమరల యజమానులు

ఆంధ్రబియ్యంమరల సంఘం (బెజవాడ) తరపున కార్యదర్శి బసవయ్యగారును మరి నల్గురును నేడు ఆడ్వైజరు శ్రీస్టీల్గారివద్దకు రాయబారంవెళ్లి ధాన్యం ధర బస్తాకు రూ 11-9-7 చొ॥ నిర్ణయించి తమకు బియ్యం సప్లయి చేయమంటున్నారు కనక కిట్టుబడి కాకున్నదని యు, ధర తగ్గించాలనియు కోరుచు విన్నపం దాఖలుచేసిరి.

సంధికై బల్గేరియా ప్రయత్నాలు

లండను, ఆగస్టు 2: బల్గేరియా ప్రభుత్వంవారు రష్యాతోనేగాక బ్రిటను అమెరికాలతో ఒక తటస్థరాజ్యముద్వారా రాయబారాలు జరుపుచున్నట్లు తనకు రూఢిగ తెలియవచ్చినని బి. బి. సి. లో నేటిదినం మాక్సు హిల్‌గారొక ప్రకటన గావించిరి.

పార్లమెంటు సమావేశం వాయిదా

లండన్, ఆగస్టు 2: పార్లమెంటు సమావేశం రేపు ముగిసి సెప్టెంబరు 26 తేదీని సమావేశమగుటకు రెండుగంటలసేపు చర్చానంతరం నిశ్చయింపబడెను. శత్రువు దేవరతుగా లొంగిపోయే పరిస్థితివంటి అత్యవసర సంఘటన లేవైనా జరిగినే అపుడు వెంటనే పార్లమెంటు సమావేశం కావచ్చునని ఈడెనుగారు ప్రకటించారు.

4-8-44 ఫ్యాక్టరీ: తిరుచినాపల్లి. Tel: "VENKATESA"

ఒరిజినల్ వెంకటేశ డైమండ్లు

(మంచి కాంతి గలవి)

రిజిస్టర్డు ట్రేడ్.మార్కు

ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్లు

(నాణ్యమునకు పేరొందినవి)

షరాపు వర్తకులవద్ద ప్రతిచోటను దొరకును.
రాళ్లపేరినగలు ఆర్డరుకు చేసి యివ్వబడును.

ప్రొప్రయిటరు: పి. కృష్ణంబినాయుడు,
షరాపువర్తకులు, బిగ్‌బజారు, తిరుచినాపల్లి.

పరిశుద్ధమైన వజ్రములు మాత్రమే అమ్మబడును.

NEELAMBAR KESHABLAL
RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్
రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,
225, హారిసన్ రోడ్, కలకత్తా.

సిల్కు, ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బాదామి రుమాళ్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.

మద్రాసుబ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,
నెం. 8, గోడవున్ వీధి, జి. టి., మదరాసు.

225, Harrison Rd, Calcutta.

Branch:- RAJENDRALAL BISHAYEE
8, Godown Sreet, Madras.

సప్లయికాకపోవుట దురదృష్టము

రాబిన్‌సన్స్
పేటెంటు బార్లీ

కావి నొకా వ్యాపార దిగుమతులు జరుగుట కష్టముగా నుండుటచే అది సప్లయి కాజాలదు.

ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

దీన్ని మీరు చదవాలి! ముఖ్యమైన ప్రకటన

ఇది లక్షలాదిప్రజలకు సహాయపడుతుంది

సౌఖ్యము, ధాతుపుష్టి, బలము, ఆరోగ్యములకు
పునర్ యౌవనమాత్రలు 21 రోజులకు రు. 4—0—0.
పైపూతకు తైలము 21 రోజులకు రు. 4—8—0.
కేవలం జన్మవల్ల కలిగిందిగాక మధ్య వచ్చిన సమస్తమైన నరాలబలహీనతకు యీమందులు పనిచేయును.

గ్యారంటీ చికిత్స:—ఈమందు పని చేయకపోతే, ఆవిధంగా ప్రమాణం మీద తెలిపినవారికి ఖరీదు పూర్తిగా వాపసుచేస్తాం.

ముఖ్యమైన నోటీసు:—నరాల బలహీనత గలవారికి మాత్రమే యీమందు పనిచేస్తుంది. గనేరియా మొదలైన సుఖ సంకటవ్యాధులకు మంచిగుణ మిస్తుంది. అది శుద్ధమైన ఉష్ణరక్తాన్ని పట్టిస్తుంది.

పాఠకులకు మీవద్దనున్న వేలకొలది ప్రశంసాపత్రాలలో కొన్ని యిచట చూపబడినవి.

(1) మేనేజరు, మైమాగజిన్, మద్రాసు:—"బాటాలలో దరూల్‌షాఫా గోలియన్ ఆఫీసు చూచాను. మానవశ్రేయస్సుకోసం యీసంస్థ చేస్తున్న పనికి చాల సంతోషించినాను. పెయ్యికిపైగావున్న ప్రశంసాపత్రాలను నేను చూచాను."

(2) కేప్టెన్ బి. హెచ్. భార్గ, ఎం.డి.డిఎస్., ఐ.ఎం.ఎస్. రాజాఘట్ నుండి:—"నరాలసుఖము అనుభవింపలేనివారికి దీనిని నేను శిఫారసుచేస్తున్నాను. ఇది యెలక్ట్రిసిటిపలె పనిచేస్తుంది. నారోగులకు యెన్నో విదేశమందులు వాడానుగాని ప్రయోజనం లేకపోయింది. దేశీయమందుల్లో నాకు నమ్మకం లేకపోయినా యీమందు మహాత్మ్యం వప్పుకొనకతీరదు."

(3) డా॥ కెనియర్ కురుపాసారి కంఠలంగి. "ఈమందు నారోగులకు బాగా పని చేసింది. పుంస్త్వహీనతకు, అకాలవృద్ధాప్యానికి, బలహీనతకు, యెంతో వయస్సుగల వారికిగూడ తప్పక గుణమిస్తుంది"

(4) డా॥ బి. సాంబమూర్తి, ఎల్. ఎం. పి. (రిజిస్టర్డు) బెజవాడ:—"ఇంద్రయజ్ఞలనము మెండలైనవ్యాధులు గలవారికి యీమందు వాడాను. జవ్యంగా గుణం యిచ్చింది."

(5) హకీం, వైద్, పండిట్ ఏ. డి. శర్మ, బిలాట్:—"యౌవనోద్రేకంవల్ల ఆరోగ్యం చెడగొట్టుకొన్నవారి కిది వరప్రసాదం. దీనితో సమానమయినది ప్రపంచంలో లేదు. దాన్ని యేరుతువులోనైనా వాడివచ్చును."

ఆర్డర్లు దిగువ అడ్రెసుకు యింగ్లీషులో వ్రాయుడు:

The Manager, DARUL SHAFA GOLIAN (Regd.) (A. P.)
P. O. Batala. PUNJAB.

కళాశాలలకు లక్షల విరాళాలు

పశ్చిమగోదావరిజిల్లా కాలేజీకమిటీ సమావేశం

ఏలూరు, ఆగస్టు 1: పశ్చిమ గోదావరి జిల్లాలో కళాశాల నొకదానిని నెలకొల్పుటకు వలయు ప్రయత్నముల గావించు నిమిత్తమేర్పడిన కమిటీ నేటిమధ్యాహ్నం శ్రీ గ్రంధి వెంకటరెడ్డినాయుడుగారి అధ్యక్షతను జిల్లాబోర్డు కార్యాలయమందు జరిగెను.

ముందు కాలేజీ జిల్లాలో ఎచటస్థాపింపవలెను విషయమై చర్చలు జరిగెను. జిల్లాకంతకునూ కేంద్రముగ నుండును గాన నిడదవోలులో స్థాపించినచో కొవ్వూరు తాలూకా తరపున, కాలేజీ నిర్మాణమునకుగాని, యితరములకుగాని రెండులక్షల రూపాయలిచ్చెదమని, శ్రీ పాతూరు సీతారామయ్యగారు చెప్పిరి. కాలేజీని పాలకొల్లులో స్థాపింప నిర్ణయించినచో, తమ తాలూకా తరపున రెండులక్షల రూపాయలు సేకరించి యిచ్చెదమని, పాలకొల్లు పురపాలకసంఘాధ్యక్షులు శ్రీ బోళ్ల వెంకటసుబ్బారావుగారు చెప్పిరి. జిల్లాకు ప్రధానగరమైన ఏలూరులో కాలేజీ యుండుట యుచితమని తమ యభిప్రాయమని చెప్పుచూ, ఏలూరుమున్సిపలు వైస్ చైర్మన్ శ్రీ రావుసాహెబు దామరాజు వెంకట్రావుపంతులుగారు, ఏలూరు తాలూకాలో, రెండున్నర లక్షలు వసూలుచేసెదమని చెప్పిరి.

కమిటీవారు స్థలనిర్దేశమును ప్రస్తుతము చేయలేదు. కమిటీవారు, కాలేజీ ఏర్పాట్ల విషయమై వెంటనే ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రారుగార్లతో సంప్రతించుటకు శ్రీగ్రంధి వెంకటరెడ్డినాయుడు, శ్రీ దామరాజు వెంకట్రావుపంతులు శ్రీ బోళ్ళ వెంకటసుబ్బారావుగార్లను మరి ఆర్గురిని, రాయబారము పెళ్ళవలసినదని కోరుచునూ, కాలేజీ కమిటీకి శ్రీయుతులు రావిపాటి రామారావు, చిట్టూరి యింద్రయ్య, బోళ్లా వెంకట్రావు, మంగళంశెట్టి చంద్రశేఖర్, తాళ్ళూరి సుబ్బారావు, జంధ్యాల లక్ష్మన్నగార్లను కో ఆప్టుచేయుచునూ తీర్మానించిరి,

ఇకనుండి ఈ కమిటీకి రా. సా. దామరాజు వెంకట్రావుపంతులుగారే సమావేశకర్తగానుండి ఉత్తర ప్రత్యుత్తరము లన్ని జరుపవలసినదనిన్నీ, 1945-46లో కాలేజీ స్థాపన యగునిమిత్తము వచ్చే నవంబరు 1 వ తేదీలోగానే రికగ్నిషను కొరకు దరఖాస్తు పంపుటలు వారు కృషిచ్పరలెనని యు తీర్మానింపబడెను.

స్వ. వి.

డాక్టరు జ్యోతిరాజుగారు

రాజమహేంద్రవరము, ఆగస్టు 1: గత 14 సంవత్సరములనుండి రాజమహేంద్రవరసమీపమున నున్న విశ్రాంతిపురము క్షయరోగ ఆసుపత్రిలో డాక్టరుగా పనిచేయుచున్నట్టియు, శానటోరియము అభివృద్ధిలోనికి వచ్చుటకును, జనసామాన్యము యొక్క ఆమోదమును బడయుటకును ముఖ్యకారకులైన శ్రీ డా॥ యస్. జ్యోతిరాజుగారు తమ ఉద్యోగమునకు రాజీనామా యిచ్చి మద్రాసుకు వెళ్లిపోవు సందర్భమున, నిన్న సాయంకాలము శానటోరియము కాంపౌండులో రోగులు శ్రీ డాక్టరుగారికి వినతిపత్రమును, 175 రూపాయలు గల పర్సును సమర్పించిరి.

శ్రీ జ్యోతిరాజుగారు రోగులయెడ ఆప్తబంధువనియు, క్షయరోగము లో ప్రసిద్ధికెక్కినవైద్యుడనియు, వీరసాదలను అపరిమిత అభిమానముతో చూచెడివాడనియు, సుగుణపుంజమనియు పలువురు ఉపన్యసించిరి. శ్రీ డాక్టరుగారి జవాబుతో సభ ముగిసెను. (స్వ వి.)

జిల్లాబోర్డు పాఠశాలలో తేనెటీగల పరిశ్రమ

ఏలూరు, జూలై 31: పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు సమావేశ మొకటి నేటి మధ్యాహ్నము బోర్డుభవనమందు శ్రీ గ్రంధి వెంకటరెడ్డినాయుడుగారి అధ్యక్షతను జరిగెను.

సమావేశమందు బోర్డువారు ఒకలక్ష రూపాయలు సేమకల్ సేవింగ్సు సర్టిఫికెట్లనందు నిలవ వేయుటకును, గుంటూరునందు నూతనముగా స్థాపింపబడిన లేడీ హూప్ కాలేజికి, ఈ జిల్లాబోర్డు తరపున ప్రతిసంవత్సరం ఒడ్డున విద్యార్థినులను, విద్యార్థి వేతనము లిచ్చి పంపుటకును, కంపౌండు ఎలివెంటరీ పాఠశాలలలో చదువుచున్న హరిజన బాలబాలికల కందరికి, ఉచితముగా పుస్తకములు, పలకం వగైరా సప్లయి చేయుటకును, తీర్మానించిరి.

జిల్లావిద్యాశాఖాధికారి పరిధిపైన ఈ జిల్లాబోర్డు యాజమాన్యములో నున్న అన్ని బేసిక్ హయ్యరు ఎలిమెంటరీ పాఠశాలలలోను తేనెటీగల పరిశ్రమ నేర్పుటకును, అందుకు పాఠశాల 1 కి ఒక తేనెటీగల గూడు కొనుటకును తీర్మానించిరి.

(స్వ. వి.)

జవుళీ వ్యాపారులు

అధికారుల సలహా

నెల్లూరు, జూలై 31: నిన్న సాయంకాలము నెల్లూరుజిల్లా కోవూరు గ్రామములో జవుళీవ్యాపారస్థులు సమావేశమై, సభకు కోవూరు ఏ. సి. టి. ఓ. గారైన సూర్యనారాయణమ్యాగారుఅధ్యక్షత వహించిరి. నెల్లూరు టెక్స్‌టయిలు కంట్రోలు ఆఫీసరు శ్రీ సి. హెచ్. వీరన్నాచారిగారు టెక్స్‌టయిలు కంట్రోలు ఆర్డరునుగూర్చియు, దొంగమార్కెటును గూర్చియు, పట్టుపడినపుడు అందులోని కష్టములను లెక్కలుపెట్టు విధానమును గూర్చియు ఒకగంటసేపు ఉపన్యసించిరి.

జవుళీవ్యాపారస్థులు శ్రీరాములుగారు, కృష్ణమూర్తి, ఎలమందయ్యగార్లు అనేకమైన ప్రశ్నలు వేయగా టెక్స్‌టయిలు ఆఫీసరుగారు తిరుగుతిరుగు జవాబు ఒసంగిరి. చెన్నికంటెనీవారు 100 మైళ్లలోపునున్న వ్యాపారస్థులకు వస్త్రములు యివ్వడములేదని గూడా చెప్పిరి.

అధ్యక్షుడు అంత్యోపన్యాసములో వ్యాపారస్థులు దానధర్మములుచేయుట ఆచారమనియు, దానికంటె అధికలాభములు తీసుకొనకుండుటయె దానమనియు, క్షుద్బాధితుల కోరుకొట్టకుండుటయె ధర్మమనియు చెప్పిరి.

నెల్లూరుజిల్లా కోవూరు జవుళీవ్యాపార సంఘమునకు నూతనయెన్నికలు యీ నెల 30 తే జరిగినవి. యం. జి. కృష్ణమూర్తిగారు అధ్యక్షులుగను, చుంచూరు శేషాచలంశెట్టిగారు కార్యదర్శిగను, గూడెం ఎల్లమందయ్య, చీమకుర్తి పెనాల నరసింహంశెట్టి, రాచపూడి వెంకటస్వామి, కావలి సుబ్బరాయుడు, తోటకూర వీరరాఘవయ్యగార్లు కార్యనిర్వాహకవర్గనుగను యెన్నుకొనిరి.

గుంటూరుజిల్లాబోర్డు మేస్త్రీల సమావేశము

గుంటూరుజిల్లాబోర్డు మేస్త్రీల కార్యనిర్వాహకసంఘ సమావేశము నిన్న యిచ్చట శ్రీ కోటురాజు వెంకటేశ్వర రావుగారి అధ్యక్షతక్రింద జరుపబడి ప్రస్తుతం బోర్డువారు యిచ్చు రు 6-8-0 కరువుభత్యము రు 10 లకు హెచ్చుచేయమనియు మెందలగు తీర్మానములను ప్యాసుచేసిరి.

నాటకంలో నిర్ణీతసంఖ్య కథికంగా రానిచ్చినందుకు జుల్మానా

ఏలూరు, జూలై 30: గత నవంబరు 11 వ తేదీని ఏలూరులో శ్రీఅద్దంకి శ్రీరామమూర్తిగారికి గావింపబడిన సన్మానసందర్భమున, ఆరాత్రి ప్రదర్శింపబడిన "వాడుకా పట్టాభిషేకము" నాటకము కంట్రాక్టరైన, పెద్దాడ వెంకట సూర్యయ్యగారు నిర్ణీతమైన ప్రేక్షకుల సంఖ్యకంటె అత్యధికముగా ప్రేక్షకులను హాలులోనికి ప్రవేశమిచ్చిరని, ఏలూరు మ్యునిసిపలు హెల్త్ఆఫీసరుగారు దాఖలుచేసిన కేసులో, నిందితునికి రు 100/-లు జుల్మానా విధించుచూ, ఏలూరు సబుమేజస్ట్రేటు గారైన శ్రీ జె. సాంబమూర్తిగారు తీర్పుచెప్పిరి.

కల్తీనేయి అమ్మినందుకు జుల్మానా

ఏలూరు, జూలై 31: సుమారు నాలుగవపాలు కల్తీ కలసిన నేయి అమ్మెననిచామర్తి సత్యనారాయణఅను ఏలూరువర్తకునికి రు 200/-లు జుల్మానా విధించుచూ ఏలూరు స్టేషనకి సబుమేజస్ట్రేటు శ్రీ జె సాంబమూర్తిగారు మొన్న తీర్పుచెప్పిరి.

(స్వ. వి)

శ్రీకాకుళం హైస్కూలు

శ్రీకాకుళం, జూలై 30: శ్రీకాకుళం మునిసిపల్ హైస్కూలులో ఇప్పటికి 1250 మంది బాలబాలికలు చేరియున్నారు. గాలివానచే శిథిలమైన బిల్డింగుల నిర్మాణమున్నూ, మరియు అదనముగా బిల్డింగులను (పెంపరీ) సిద్ధము గావచ్చినవి. ఇంకను విద్యార్థులు చేరుటకు ఉన్నారు. గతసంవత్సరముకంటె యీ సంవత్సరం షుమారు 200 మంది బాలబాలికలు హెచ్చిరి.

పంచదారపకుల సంఘం

గుంటూరు, ఆగస్టు 1: గుంటూరులో ఇటీవల యేర్పడిన ప్రింటర్సు (అచ్చుపని) సంఘమువారు వారి ప్రెస్సులో సమావేశమై ప్రభుత్వమువారిచే ఆమోదింపబడిన ప్రెస్‌కంట్రోలు ఉత్తరువు చాల కఠినముగా, దానిని వీరు సూచించిన ప్రకారము మార్పుచేయవలెనని కోరారు.

1943 లేక 1939 సంవత్సరము గరిష్ఠ సంవత్సరము (Basic Year)గా పాటించి యిప్పుడు యిచ్చుచున్న సరకును నూటికి 30 నుండి 50 వరకు ఎక్కువచేయవలెనని కోరారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఆంధ్ర విశ్వవిద్యాలయ జి ఆలజి (భూగర్భశాస్త్రము) శాఖకు రీడరుగా కాశీ విశ్వవిద్యాలయములో ప్రస్తుతము ఉపన్యాసకులుగా నున్న డా॥ చొప్పాంకర్ డి. యస్. సి. (Choplanker) గారు నియమింపబడ్డారు. వీరు ప్రొఫెసరు రోడేగారి నుండి చార్జి తీసుకొనెదరు.

చారిత్రశాఖలో శ్రీ వీర మణి అను ప్రొఫెసరుగారిని నియమించారు. వీరు పురోహితచరిత్రకు ఉపన్యాసకులుగా నుందురు.

శ్రీ కొడాలి సుబ్బరాయ వర్ధంతి

ఏలూరు, జూలై 31: ప్రఖ్యాతాంధ్ర కవికుమారుడైన కీ॥ శే॥ కొడాలి సుబ్బారాయని వర్ధంతి నేటి సాయంకాలం ఏలూరు సాహిత్యమండలి యాజమాన్యమున దివ్యజ్ఞాన సమాజమందు జరుపబడెను. బ్రహ్మశ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు వర్ధంతి కధ్యక్షత వహించిరి.

ప్రార్థనానంతరము కార్యక్రమములో మొదటి యంశముగ శ్రీ కొడాలి సుబ్బారావుగారిచే రచింపబడిన "హంపీక్షేత్ర కావ్యమందలి "విద్యారణ్యస్వామి" ఘట్టము వారి సోదరులు శ్రీ చంద్రమౌళీశ్వరరావుగారు పఠించిరి. వారే తమ కనిష్ఠ సోదరుడైన శ్రీ కొడాలి రాజారావుగారిచే రచింపబడిన "విషాదగీతి" యను పద్యరచననుకూడ తరువాత చదివి వినిపించిరి. తరువాత శ్రీ ముల్లంగి రామకృష్ణారెడ్డి, బి. ఏ. బి॥ఎల్. గారు శ్రీసుబ్బారావుగారినిగూర్చి మాట్లాడుతూ శ్రీ సుబ్బారావుగారు, ఉద్రిక్త హృదయుడైన జాతీయవాదియే గాక తానాంధ్రుడనని ఎల్లప్పుడు గర్వించిన వ్యక్తియనియు, "వేయికి జాలుపోతెలుగువీరు డొకండు" అని వారు వ్రాసిన పద్యభాగమే వారిభావములను వ్యక్తీకరించు చున్నదనియు, మనస్మృతిపథం నుండి దాటిపోయిన ప్రాచీనాంధ్ర సామ్రాజ్యమైన విజయనగర సామ్రాజ్య వైభవమును కండ్లకు కట్టినట్లు అమరకావ్యము వ్రాసి ఆంధ్రవాఙ్మయచరిత్రలో శాశ్వత స్థానము సంపాదించు పున్నాడనియు ఉపన్యసించారు.

తరువాత శ్రీ సుసర్ల నాగేశ్వరశాస్త్రిగారుపన్యసించారు.

అధ్యక్షులవారు శ్రీ సుబ్బారావుగారి కవిత్వాన్ని గురించి మాట్లాడుతూ జాతి నిద్రితావస్థనుండి మేల్కొనుచున్నపుడు ఆయావనావస్థలో విశృంఖల మనోభావముల వెల్లడించు స్థితిని శ్రీ సుబ్బారావుగారి కవిత్వము చూపించుచున్నదనియు, వారు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారివలె ఆచార్యశిక్షమున గూర్చిని ప్రబోధించు గురుదేవులవలెగాక, కథావస్తువులో తానుగూడ ఒక పాత్రగ ఆవేదనను అనుభవించి కవిత్వము వ్రాసెననీ, సీసపద్యమును, కథను నిరాటంకముగ కొనసాగించుట కుపయోగించిన కొలదిమంది లో వీరొకరనీ మున్నగు వివరములు నుడివిరి. నేడు ఆంధ్రమందు సరియగు నాటకములు నాటకకర్తలు లేనిలోటును గురించి ముచ్చటించుచూ, నాటకకర్తకుండవలసిన ఉద్దేశము, భావనాశబలత, కవిత్వపటిమ అన్నిటికన్న ప్రజాజీవితమునందు లీనమై అందలి భిన్నభిన్న ప్రవృత్తుల గమనించి ప్రకటింపగల నేర్పు యివన్నియూ శ్రీ సుబ్బారావుగారి యందుండెననీ, వారే బ్రతికియుండిన వారి లేఖనుండి ఉత్తమనాటకములు లభింపగలవని తామాశించుచుంటి మనీ శ్రీ కృష్ణశాస్త్రిగారు ముగించిరి. వందనములతో సభముగిసెను.

పశ్చిమగోదావరిజిల్లా ఆంధ్రఆయుర్వేద వైద్యసమ్మేళనము

పశ్చిమగోదావరిజిల్లా ఆంధ్ర ఆయుర్వేద వైద్యసమ్మేళనము ది 6-8-44 తేదీ మధ్యాహ్నం 1 గంటకు భీమవరం గ్రామోద్యోగీయుల భవనమందు బ్ర శ్రీ. పండిత మల్లాది రామమూర్తి శాస్త్రిగారి అధ్యక్షతను జరుగును. హైదరాబాదు నాస్త్రళ్యులు ఆంధ్రవైద్యమండలి అధ్యక్షులును అగు పండిత వేదాల తిరుమల వేంకటరామానుజస్వామిగారు సభను ప్రారంభించెదరు.

చేబ్రోలు వెంకటసుబ్బారావు,
కార్యదర్శి, ప. గో. జిల్లా వైద్యసంఘము.

కృష్ణాజిల్లా కాంగ్రెసువర్కరుల సమావేశము

ది 6-8-44 ఆదివారము సాయంత్రం 5 గంటలకు బెజవాడలో పున్నమ్మతోట లోనున్న పిడికిటి రామకోటయ్యగారి యింటివద్ద కృష్ణాజిల్లా కాంగ్రెసు వర్కరులు సమావేశమయి, పూజ్య మహాత్మా గాంధీజీ పరిష్కార సూచనలను గూర్చి మన అభిప్రాయము తెలుపవలసియున్నది. గాన కాంగ్రెసు వర్కరు లందరు విచ్చేయ ప్రార్థన. ఇట్లు,
పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డి.

21 వ ఆంధ్రరాష్ట్రీయ ఆయుర్వేద వైద్యసమ్మేళనము

విదదవోలు, ఆగస్టు 1: పై సమ్మేళనము 1944 డిశంబరు 9, 10, 11 తేదీలలో జరుపుటకు ఏర్పాటుచేయవలసినది. కాబట్టి ఆయుర్వేదవైద్యులు యావన్మంది సమ్మేళనమునకు విరాళములు యిచ్చి సభ యుపద్రవముగా జరుపుటకలందులకున్నూ వైద్యాభిమానులు ధన వస్తు సహాయములు చేయుచు పైసమ్మేళనమునందు పాల్గొనగలందులకును ప్రార్థించుచున్నాడను వుత్తరప్రత్యుత్తరములు యీక్రింది యడ్రస్సుకు వ్రాయవలయును.

వైద్యవిద్వాన్, నాడీవిదాన శిరోమణి;
డా॥ దంటు సాగేశ్వరరావు.

ప్రకటన

నేను కాకినాడ జగన్నాథపురంలో The East India Produce Company (2) D. S. Murty & Sons, పేరుతో చేయుచున్న వ్యాపారములు నా స్వంత వ్యాపారములు అయివున్నవి. వాటియందు నా తండ్రిగారికి గాని నా కుమారులకు గాని యేవిధమైన హక్కున్నూ లేదు. నాకు వుండుకున్న చరస్థిర రూపకమయిన ఆస్తులు యావత్తు నా స్వార్జితపు ఆస్తులయివున్నవి. నాకు పితార్జితపు ఆస్తి యేమిన్ని లేదు. విచ్చలవిడిగా తిరుగుచున్న నా మేజరు కుమారుడు అప్పారావు నా బంధువుల కుట్ర ప్రోత్సాహములకు లోనై రుణములు చేయు దురుద్దేశ్యముతో వున్నట్లు తెలియవచ్చినది. అట్లు జరిగించిన యెడల అట్టి వ్యవహారములు ఏవిన్ని నా ఆస్తిని గాని నన్ను గాని Bind చేయవు అని యిందుమూలంగా తెలియచేయుదను అయినది. నాతాలూకు చరస్థిరరూపకమయిన ఆస్తులయందు గాని నేను చేయు వ్యాపారములందు గాని నా తండ్రిగారికి గాని నా కుమారులకు గాని ఏవిధమైన హక్కున్నూ లేదు.

దేవురపల్లి సూర్యనారాయణమూర్తి, కాకినాడ.

ఫ్యాక్టరి - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly

ఒరిజినల్

శాంతావజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు రిజిస్టర్డు

నెం. 61228 రు నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 2-8-0 లేసరిసైజు కమలం 1-కి రు. 1-12-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు లేసరిసైజు కమలం 1-కి రు. 2-4 కమలం 1-కి రు. 1-2

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాపు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

అమలాపురం బోర్డుహైస్కూలు హాస్టలు నిర్మాణనిధి

ఒక విన్నపము

అమలాపురం (తూర్పుగోదావరిజిల్లా) హైస్కూలుకు, హైస్కూలయిననాటినుండి 1945 వ సం॥కు షష్టిపూర్తియగును. ఈస్కూలు ప్రాతవిద్యార్థులు ఈ షష్టిపూర్తి ఉత్సవముల నెట్లు చేయవలెను విషయమును నర్చించి అప్పుడు చేయు ఉత్సవములతోబాటు ఆనాటికి స్కూలుకు ఒక సువిశాలమగు రెసిడెంషల్ హాస్టలును, వంటయిల్లు, భోజనశాల, ఉమ్మడిగది, వార్డెను నివేశనగృహముతో సహా నిర్మింపవలెనని సమంజసమగు నొక తీర్మానము చేసియున్నారు.

ఈ స్కూలునందిప్పుడు ఇంచుమించు 1500 మంది విద్యార్థులున్నారు. తూర్పుగోదావరిజిల్లాబోర్డులోగాని, పరిసరజిల్లాలలోగాని ఉన్న ఏస్కూలుకంటెను ఈస్కూలు విద్యార్థులసంఖ్య చాల ఎక్కువ. ఈ స్కూలువిద్యార్థులలో దాదాపు 30% విద్యార్థులు చుట్టుప్రక్కల షుమారు 8 మైళ్లలోనున్న గ్రామములనుంచి వచ్చి, దాదాపు మధ్యాహ్నపు భోజనములేకయే సాయంత్రము ఇండ్లకు తిరిగిపోవుచుందురు; ఇంచుమించు 20% విద్యార్థులు ఊరిలో అక్కడక్కడ, ఆ లేవయసున వారి దేహారోగ్యమునగాని మనోవికాసమునకుగాని అనుకూలపడని పరిస్థితులలో, గదులు అద్దెకు తీసికొనియుందురు. తెలివితేటలుగల ఒక వార్డెనుతో ఒక హాస్టలుండుట చాల సంవత్సరములనుంచి అవసరమైయున్నది. హాస్టలు నడుపుప్రయత్నము వెనుక రెండుమార్లు జరిగినది. కాని రెండుమార్లును ముఖ్యముగా స్వంతభవనము లేనికారణముచే హాస్టలు ఎత్తివేయవలసివచ్చినది. అవసరమును సౌకర్యములన్నియు కలిగి 150-200 మంది విద్యార్థులుండుటకు తగిన హాస్టలు నిర్మించుటకు యించుమించు రు. 30,000 లగునని అంచనా వేయబడినది. ఈ మొత్తమునకు ప్రాతవిద్యార్థులవద్దనుండియు, ఉదారమనస్కులగు విద్యాభిమానులవద్దనుండియు, చేశమంతటను నుండాలు వసూలుచేయు ప్రాతవిద్యార్థులు తీర్మానించియున్నారు. నేటివిద్యార్థులే రేపటి పౌరులు. వీరే రేపు మనజాతిగ నేర్పడెదరు. ఈ మన భవిష్యజ్జాతిని పోషించెడి విద్యాలయములే స్కూళ్లు. ఈవిధమున మంచి విద్యాలయము ప్రతిదియు ఒక జాతీయసంస్థయే గనుక సదుద్యమములను ప్రేమించు ఉదారహృదయుల సానుభూతి పొందదగియున్నది.

ఈ స్కూలు విద్యార్థులు దేశమంతటను వివిధరంగములలో అత్యున్నతపదవుల నలంకరించియున్నారు. వీరిలో కొందరి పేర్లనుమాత్రమే యిచట లెఖ్ఖించుచున్నాము. మద్రాసు మాజీగవర్నరు సర్ కె. వి. రెడ్డిగారు, కొడైకనాల్‌లో ఆబ్జర్వేటరీ డైరెక్టరు డాక్టరు ఎ. యల్. నారాయణగారు, మద్రాసు, ఆంధ్రవిశ్వవిద్యాలయములలో ప్రశంసనీయముగ సేవజేసి రిటైరయిన ఆచార్య విస్సా అప్పారావుగారు, ఉస్మానియావిశ్వవిద్యాలయమున పేరుగాంచిన శ్రీ టి. వీరభద్రుడుగారు, సుప్రసిద్ధ కాంగ్రెసుయోధుడు త్రికళా వేంకటరావుగారు, త్రిత్యాగరాజన్, ఐ. సి. యస్. (రిటైర్డు).

లాంగ్‌మన్సు గ్రీన్ అండ్ కో వారి ప్రతినిధిగ పేరొందియుండిన శ్రీ కె. జోగయ్యగారు ఈస్కూలు ప్రాతవిద్యార్థి, ప్రాతఉపాధ్యాయులు. ప్రాతవిద్యార్థులయొక్క ఒక ప్రావిజనల్ కమిటీచే వీరు జాయింటుట్రెజరరుగ నియమింపబడి, చేశిన పర్యటనము చేసి విద్యాభిమానులను హృదయులనుంచి విరాళములు పోగుచేయ అధికారము పొందియున్నారు.

లేదయస్కులను ఈవిద్యార్థుల కష్టములతీర్చి వారిని ఆదుకొనవలసినదిగా ఉదారహృదయులను ప్రజలను యీకమిటీ హృదయపూర్వకముగా విన్నపముచేయుచున్నది.

మిక్కిలి ప్రోత్సాహకరమగు నొకవిషయమేమన, ఈస్కూలుయొక్క పేరొందిన ప్రాతవిద్యార్థులలో నొకరును, యశఃకాయులునగు డాక్టరు యస్. యస్. గంటి (ఫ్రాన్సికొలనీ, దాదర్, బొంబాయి)గారి తండ్రియగు శ్రీగంటి సుబ్బారాయుడుగారు స్కూలు జూబిలీ ఉత్సవము జరుపు సందర్భమున రు. 10,000 ల విరాళము అప్పుడే ప్రకటించియున్నారు. ఈ మొత్తము ప్రతిభాశాలురగు దీనవిద్యార్థులకు ఉచిత వేతనములనిధికి మూలముగ నుండును.

విరాళములు, చందాలు అన్నియు ట్రెజరరుకు పంపగోరెదము.

పి. పద్మనాభం, వకీలు,
పబ్లికు ప్రాసిక్యూటరు, అమలాపురం.

డి. యం. సోమయాజులు,
మునసబు, ముక్కామల (తూ॥ గో॥ జిల్లా)

ఎ. రామమూర్తి, బి.ఎ.యల్.టి.,
మానేజింగు డైరెక్టరు,
ఆంధ్ర పెంటెఫిక్ కంపెనీ, మచిలీపట్నము.

వేంకటరావు సిస్టా,
ఎం. ఎస్. ఎం. ఏ. (లండన్).
మానేజింగు డైరెక్టరు,
అడార్జున్ లి॥ బొంబాయి,
(కమిటీసభ్యులు).

పి. సూర్యనారాయణ, బి.ఏ ఎల్.టి.,
హెడ్‌మాస్టరు, బోర్డుహైస్కూలు,
అమలాపురం, (ఎక్స్-అఫీషియో ప్రెసిడెంటు)

కె. వియ్యన్న,
రిటైర్డు టీచరు, బోర్డుహైస్కూలు,
అమలాపురం, (జాయింటు సెక్రటరీ).

పుట్రేవు సూర్యనారాయణ,
ఎం. ఏ. ఎల్. టి.
టీచరు, బోర్డుహైస్కూలు,
అమలాపురం, (జాయింటు సెక్రటరీ).

కె. వెంకటరత్నం, బి.ఏ.బి.యల్.
అడ్వకేటు, జిల్లాబోర్డుసభ్యులు,
అమలాపురం, (ట్రెజరరు).

కావలెను

మంచిస్థితిలో వుండి బాగా పని చేయుచున్న ఒక పూర్తి సెకండ్‌హాండ్ టాకీ యెక్విప్‌మెంటు కావలెను. వివరములకు:

ఎం. సి. సోమప్ప, ల్యాండు లార్డు యెమ్మిగనూరు పోస్టు (అదోని తా॥ బళ్లారి.)

వివేకవంతులైన తలిదండ్రులు

విశేషులైన తలిదండ్రులు తమ కుమారుడు ఐ. ఎ. ఎఫ్. లో కమీషన్డు ఆఫీసర్ పైలట్‌గా పనిచేయుటకు అనుమతింతురు. ఈ యుద్ధం ముగిసిన తరువాత, పూర్తిగా ట్రెయినింగు అయిన ఐ. ఎ. ఎఫ్. పైలట్ పౌరసంబంధమైన విమానయానములో బాగుగా జీతము లభించు వివిధరకములైన

ఉద్యోగములకు కావలసియుండు నని తెలిసిగల తలిదండ్రులు తెలిసికొందురు. అందువల్ల నేడు తన దేశమును కాపాడుటకు తోడ్పడి భవిష్యజ్జీవితరంగమునకు సమర్థుడై యుండదలచిన తమ కుమారునకు వివేకముగల తలిదండ్రులు దీనించి ప్రోత్సాహ మొసంగి పంపెదరు.

17½ మొదలు 28 సం॥ల లోపు వయస్సు గల అభ్యర్థులు ఐ. ఎ. ఎఫ్. లో ఆఫీసర్ కాడెట్సుగా చేరుదురు. వారికి రోజుకు రు 5 4 లున్ను వివాహితులైనచో నెలకు రు 55/- లున్నూ ఇవ్వబడును. నివాసవసతి, భోజనము దంతచికిత్స, వైద్యచికిత్స ఉచితము. విమానమును నడుపుటలో యెలిమెంటరీ ట్రెయినింగు జయప్రదముగా పూర్తి చేసినవారు నెలకు రు 405/-ల జీతముమీద ప్రొబేషన్ కమీషన్డు ఆఫ్టింగు పైలట్ ఆఫీసరుగా నియమింపబడుదురు ఆ ప్రొబేషనరీ కాలము మైనతరువాత, నెలకు రు 490/-ల జీతముమీద పైలట్ ఆఫీసరుగా నియమింపబడెదరు. ఆరు నెలలు తృప్తికరముగా పనిచేసిన తరువాత, నెలకు రు 530/-ల జీతముమీద ఫ్లయింగు ఆఫీసరుగా నియమింపబడుదురు. తరువాత ప్రమోషను, తన శక్తి సామర్థ్యములమీదను, యెస్టాబ్లిషుమెంటులో ఖాళీలు వచ్చినదాని మీదను ఆధారపడి యుండును. వివాహితులకు హెచ్చు జీతము యివ్వబడును.

I. A. F. Z 2290 దరఖాస్తుఫారము యేరిక్రూటింగు ఆఫీసులో నైనా, జనరల్ పోస్టాఫీసు, పోలీసు కమీషనరు, ప్రావిన్షియల్ సెలెక్షన్ బోర్డు సెక్రటరీ, లోకల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రీటువద్ద నైనా దొరకును.

ఐ. ఎ. ఎఫ్. లో చేరి విమానమునందు పనిచేయుడు.

Fly with the I.A.F.

935

మద్రాసు: సెక్రటరి. ప్రావిన్షియల్ బోర్డు, సెనేట్ హౌస్, చేపాక్. ట్రిప్లికేన్, మద్రాస్.

హాస్కో ఇచ్చియు

అంటారు జపానువారు.

ఎనిమిది మూలలూ

ఒకే కప్పుకిందట—

ప్రపంచంఅష్టదిక్కులూ

జపాను గడుణ కింద

ఉండాలని కాబోలు వీరి

ఆశ. ఇండియాకు జపాను

శరణ్యం అక్కరలేదు.

విజయము

ద్వారా

స్వాతంత్ర్యము

1021.T6.

ఖైదీల సంఖ్య

జూలై 25 వ తేదీకి పూర్వం ఒక మాసం రోజులలో నాగ్నంక్షి ఇటలీలోనే 52,000 మంది జర్మన్ సైనికులు ఖైదీలుగా చిక్కినట్లు యుద్ధమంత్రి జేమ్స్ గ్రిగ్ కామన్సుసభలో ప్రకటించారు. వీరిలో ఇద్దరు శత్రుపీఠానికి, ఒక అడ్మిరల్ (నౌకాదళాధిపతి) వున్నారు.

బాంబుచేకూలిన ఇంటికుప్ప క్రింద కొన్నిగంటలుండెను.

కిళ్లవాకనొప్పులు కలిగినవి - వాటికి "కృష్చన్" చికిత్సప్రయోగింపబడెను

డబ్లిను. హెన్సు దొరసానిగారు లండనుపైన నాజీవిమానములు దాడి సలిపినప్పుడు తన అనుభవాలను తెలుపుతూ యిట్లు వ్రాసింది:

"కొన్ని నెలలక్రితం, ఆదారుణ విమాన దాడులలో ఒక కూలిన యింటికుప్పక్రింద కీళ్లకు టలో కొన్నిగంటలపాటు వున్నాను. తిర్వాత రక్షింపబడితిని. కీళ్లల్లో నానటం వల్లనో యేమో నాకు తెలియదు. కాని, నుండె అదురుపు కొన్నాళ్లు ఆస్పత్రిలో చికిత్స పొందితర్వాత కీళ్లవాతంతో దారుణంగా బాధపడ్డాను. అప్పుడు దీర్ఘకాలంగా కృష్చన్ సాల్టును సేవించుచున్న నా మిత్రురాలొకతె, నన్ను కృష్చన్ సాల్టును సేవించమని పట్టుపట్టింది. ఆమె చెప్పినట్లే పుచ్చుకున్నాను. క్రమేణ ఆనొప్పులు తగ్గిపోయినవి. నాకు కృష్చన్ తత్వం అలవడింది. నేటికి ఆ బాధలనుంచి నాకు విముక్తికలిగింది" డబ్లియు హెన్సు, లండన్.

హెన్సు దొరసానివలెనే బ్రిటన్‌లో వేలకొలది ప్రజలు కృష్చన్‌ను సేవిస్తున్నారు కీళ్లవాతపు చిహ్నాలు కనిపించడం తోటే వాటిని అణచివేయుటానికి, కృష్చన్ను పిలుస్తారు. కృష్చన్ రెండుగుణాలనిస్తుంది. అది విరేచనకారి, ధారాళంగా మూత్రము అగును. అది అధికంగావున్న మూత్ర సం॥మైన ఆమ్లాన్ని త్వరితంగా క్రమమార్గాన్ని శుభ్రపరిచేటందుకు సహాయకారిగా పనిచేస్తుంది.

అన్నిస్టోరులు, కెమిస్టులవద్ద, బజార్లలోను దొరకును. Kruschen.

No 1

"లివరైన్"

పిల్లల కడుపులో బల్లచ్చాడికి

రాజా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. వత్తునంటి పెత్తని కురులను పెంచును.

గ్లాక్సో

బిడ్డల ఆహారము

ప్రజలకు

కంట్రోలు ధరలు

1943 డ్రగ్సు కంట్రోలు ఆర్డరుక్రింద. గ్లాక్సో లేబరేటరీస్ లిమిటెడ్. వారి పైబిడ్డల పాల ఆహారము యొక్క గరిష్ఠమైన చిల్లరధరలు దిగువ తెలుపబడినవి. అవి యిప్పటినుండి అమలులో నుండును.

DRUG PRICE CONTROL INDIA

గరిష్ఠధరలు	
1 పౌ॥ డబ్బాలు	రు. 2-13-0
2 పౌ॥ ,,	రు. 5--6-0

ఇంతవరకు హెచ్చుగా కొనుగోలుదారులు చెల్లించవద్దు. చిల్లరవర్తకులు అడిగి నగదురాబడు తీసుకొనండి. ఏమైనా విశ్వాదులుంటే, న్యూఢిల్లీ, ఇండస్ట్రీస్ అండ్ సివిల్‌సప్లయిస్ డిపార్టుమెంటుకు తెలియబరచండి.

వర్తకులయొక్కయు ప్రజలయొక్కయు శ్రేయస్సుకొరకు ప్రకటింపబడినది.

గ్లాక్సో లేబరేటరీస్ లిమిటెడ్.

ఇండియాలో ప్రతినిధులు:

హెచ్. జే. ఫాస్టర్ అండ్ కో లిమిటెడ్.

బొంబాయి - కలకత్తా - మద్రాసు - లాహోరు

అలగప్ప చెట్టిగారికి సన్మానం

కార్పొరేషనువిధులగూర్చి హితవు

మదరాసు, ఆగస్టు 3: డా॥ అలగప్ప చెట్టిగారికి నిన్న సాయంకాలం మదరాసు కార్పొరేషను సభవారు సన్మాన మొసంగిరి. మేయరు డా॥ నియంతుల్లాగారు, కమిషనరు పి. వాయిగారు, సభ్యులు వారికి స్వాగత మొసంగి, సభా మందిరమునకు తీసుకపోయిరి. మేయరు సన్మానపత్రమును చదివిరి.

నాటకోటి సెట్టి మూరులలో ఎవరును పొందని ఎం. ఎ డిగ్రీపొంది, తరువాత బారిష్టరయి విద్యాధికత పొందుటతో సంతృప్తి చెందక, అనేక, సంఘాభివృద్ధి సంస్థలకు, విద్యాసంస్థలకు విరివిగా దానము లొసంగినందుకు కొనియాడిరి. కార్పొరేషనువారు అనేక ధర్మసంస్థలను తలపెట్టుచున్నారు. కాని డబ్బు చాలక ఆలస్యమగుచున్నదని తెలిపిరి.

డా॥ అ చెట్టిగారు తిరుచినిట్లు గౌరవించినందుకు కృతజ్ఞత తెల్పుచు, ఇతర నగరాలకన్న మదరాసు చాల అభివృద్ధి చెందినందుకు ప్రశంసించి, యింకను మరికొన్ని ఆలోచనలను తొలగించి పేదవారికి మంచి గృహములు కట్టించుట, బిచ్చగాండ్రవసతి గృహములు మున్నగునవి యేర్పాటుచేయాలనిరి.

మైసూరులోని వాంచి పూర్ ఫండు వంటి పేదలవసతివిధి ప్రారంభించుట మంది విద్యార్థిత్తి చాల అవసరమని నమ్మకం. ఇటువంటి ధర్మకార్యాలలో దేశికన్ను సహాయంచేయుచున్నా సంతోషంగా చేస్తాను. పరిశ్రమల అభివృద్ధికై మన దేశంలో శాస్త్ర పరిశోధన చాల అవసరం. మన రాష్ట్రంలో చాలమంది వెట్టుబడిదారులన్నారు గాని పారిశ్రామికులు లేరు. పారిశ్రమలు పెంచుటకు ప్రభుత్వంవారు ప్రధానపాత్ర వహించాలి. విశ్వవిద్యాలయాలు ప్లానువేయాలి" అని అలగప్పచెట్టిగారు తెలిపిరి. చాలమంది పురప్రెద్దలు సభకు వచ్చిరి. సభానంతరం విందు జరిగెను.

మేయరు ఎన్నిక సంప్రదాయం

నిబంధనలమార్పు సూచన

మదరాసు, ఆగస్టు 2: మదరాసు కార్పొరేషను మేయరు ఎన్నిక విషయమునగల వివిధ సంఘాలవంతుల సంప్రదాయం మార్చుటను గూర్చి నియమింపబడిన ఉపసంఘం వారు తమ నివేదికను కార్పొరేషనకి దాఖలుచేసిరి మేయరుని ఏ సంఘంనుండి ఎన్నుకుంటారో ఆ సంఘం తరువాత పేర్కొనబడిన సంఘంవారిని ఆయేడు డిప్యూటీ మేయరుగా ఎన్నుకోవాలి. క్రైస్తవులు యూరోపియనుల సంఘములు రెండుగ నెంచి ఒకయేడు క్రైస్తవులైతే తరువాత ఛాన్సులో యూరోపియను మేయరుని ఎన్నుకోవాలి ఇతర విషయాలలో మార్పుండరాదు. అని శిఫారసుచేసిరి.

ప్రయాణ నిషేధం

గుంటకల్లు - రాయచూరు లైనుపైని ఆగస్టు 3 నుండి 9 వరకు మంత్రాలయం వద్ద ఉత్సవానికి సంబంధించినవారికే రైలు టిక్కెట్లు యివ్వబడునని డి ఫెన్సరూల్సు ప్రకారం నిర్ణయించిరి.

స్కూలరు ఫీస్సులు

బెంగళూరు సైన్సు ఇన్‌స్టిట్యూటులో స్కూలరుఫీసులు యుద్ధకాలంలో 11 నుండి 18 వరకు ప్రభుత్వంవారు పెంచిరి. నెలకు రూ 56 ఒసంగెదరు.

ఉద్యోగుల మార్పులు

ఎఫ్. ఆర్. బ్రిస్లీగారు ఐ. సి. ఎస్. జూలై 13 నుండి సెప్టెంబరు 30 వరకు సెలవొసంగబడిరి.

ఎ. సత్యనారాయణ మూర్తిగారు ప. గోదావరి డిప్టీకలెక్టరుగా రా. పా. బి. పాపరాజు పంతులుగారి స్థానే నియమింపబడిరి.

డా॥ ఎస్. ఎన్. గుప్తాయతుగారు, ఆంధ్రమెడికలు కాలేజీలో కంటివైద్యం ప్రొఫెసరుగ డా సి. అబ్బుగారిస్థానే నియమింపబడిరి.

'జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలి'

హెచ్చి డి. మెహతా ప్రసంగం

లాహోర్, ఆగస్టు 1: వివిధ పక్షాలకు, వివిధవర్గాలకు చెందిన భారతీయులందరి హృదయపూర్వక సహకారంతో కేంద్రంలో జాతీయప్రభుత్వాన్ని స్థాపించి, ఇండియా ప్రభుత్వం సమృద్ధ్యవాన్ని ప్రదర్శించాలని భారత వాణిజ్యమండలి అధ్యక్షుడు హెచ్చి. డి. మెహతాగారు నుండలి వార్షిక సమావేశంలో ఉపన్యసించారు.

చర్చిల్ యుద్ధసమీక్ష

1 వ పేజీ తరువాయి

త్యం లేదని అనిపిస్తున్నదని అనెను ఒక వేళ త్వరలో విజయంరాదా, అది లక్ష్యమయ్యేవరకు పోరవలెనని ఉద్బోధించెను.

ఫ్రెంచిదేశపు నకు విజృంభించి యూరులో, ప్రపంచంలో ప్రబలరాజ్యం కావలెనని, పోలండుకు ఇది ఆజన్మసుమ సమయమని (పోలండు రష్యా సమస్య ప్రస్తావించి) చర్చిల్ ప్రకటించెను.

టర్కీ తెగతెంపులు

జర్మనీతో టర్కీ తెగతెంపులు చేసుకొన్నదనీ బ్రిటన్, టర్కీ ఒడంబడికనుసరించి అదిజరిగిందనీ బ్రిటిషు ప్రధానమంత్రి తెలియజేసెను.

జర్మనీపైన్యాలు అన్నిరంగాలలో దెబ్బతిని మరలి రావడమేగాక, జర్మన్ ప్రముఖ్యులు ముఖ్యులు కాళ్లాడుకొని చస్తున్నారనీ, జర్మనీలో పుండుపుట్టిందని ఇందువల్ల విదితమవుతున్నదనీ ఐనప్పటికీ దీనిని నమ్ముకొని ఆలసించక స్వయం శక్తిపై ఆధారపడవలసిందనీ చర్చిల్ హెచ్చరిక జేసెను.

యూ-బోట్ పీడ ఇంకావున్నదా?

యూ-బోట్ పీడను గూర్చి చర్చిల్ ఇట్లనెను. "ఎల్లీ యూ-బోట్ యుద్ధం ప్రారంభ కావచ్చును. ఇతోధిక వేగంతో వెళ్లగల జలాంతర్గాములను జర్మనులు నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారని విన్నాను. ఇంకా అనేక విషయాలు వినవస్తున్నవి. వీటిని నమ్మరాని వార్తలని త్రోసివేయరాదు. విమానబలంలో జర్మనీ కొంత ఆధిక్యత సంపాదించినా సంపాదించవచ్చు."

అడ్మిరల్ మౌంట్‌బాటెన్ నియామకం, ఆగ్నేయ ఆసియా రంగంలో 2½ లక్షల మంది బ్రిటిష్, తదితర సామ్రాజ్యసైనికుల నియోగం జరిగిన తర్వాత సంఘటనలను చర్చిల్ ఇట్లు వర్ణించెను. "మన ఈ ఉద్యమానికి ఎరురుదెబ్బ తీసినట్లుగా జపాన్ ఇండియాపై దండెత్తిరచ్చింది. అక్కడి అమెరికన్ విమానమార్గాన్ని భగ్నంచేసే యత్నం జరిగింది. 1200 మైళ్ల రంగం పొడవునా ఫ్రీబ్రదరిలో ఘోరయుద్ధం జరిగినవి. కడపట అన్ని తావులలోనుండి జపాన్ దళాలను తరిమికొట్టడమైనది"

రష్యాసైన్య ప్రశంస

రష్యాసైన్యాన్ని చర్చిల్ ఈవిధంగా ప్రశంసించెను: "రష్యాసైన్యాలు జర్మన్ బలముల దుంపతెగనేసినవి. ఆకాశంలో, సముద్రంలో మనకు బలం వుండెను గాని, ఇంతగా జర్మనులను అణచగల శక్తిలేదు. కొన్ని ఏండ్లకుగాని మనకాశక్తి సాధారణంగా కలిగేది కాదు. సోవియట్ సేనలే అందుకు తగినవి. మార్షల్ స్టాలిన్ కి పెజేజీ."

జపాన్ పరిస్థితిని గూర్చి చర్చిల్ ఇట్లనెను: "మిత్రమండలి బలముల ధాటికి జపాను తాళజాలకపోయెనని రుజువైనది. అడ్మిరల్ టోజో పదచ్యుతి జరిగింది. ఆతడి సహచరి అడ్మిరల్ యమామాటో ఒకప్పుడనెను: 'వాషింగటన్ నగరంలో మిత్రమండలికి యుద్ధనిరామ మరతులను తెలియజేస్తాను.' ఈ మార్పుయొక్క ప్రభావాన్ని సరిగా నిర్ణయింపజాలము. కాని ఇదివర కనుకున్నంత కంటే చాల త్వరలోనే హిట్లర్ తర్వాత జపాను ఓటమి సంప్రాప్తం కాగలదని తోస్తున్నది."

ఇండియా దండయాత్ర విషయమై బ్రిటిషు ప్రధాని ఇట్లనెను. "ఇంకొకసంవత్సరం వరకు ఇండియాపై దండయాత్ర రాదు. వైనాకు విమాన సప్లయి మార్గం బలపడింది. ఇంతవరకు మిత్రబల చర్యలు అరంగంలో కార్యసాధన చేసినవి." పసిఫిక్ రంగంలో జపాన్ నౌకాబలంకంటె అమెరికాబలం రెండింతలై వున్నదని చర్చిల్ తెలియజేసెను.

రెండవరంగం అగ్రిమెంటు

రెండవరంగాన్ని గురించి రష్యాతో జగిన టెహరాన్ చర్చలను బ్రిటిషు ప్రధానమంత్రి ఇట్లు వివరించెను: "మే ఆఖరులో లేక జూను మొదటివారంలో వాయల్ దాటుతా మని మే మంటిమి. ఆ సమయంలోనే ప్రాచ్యరంగంలో రష్యను సేనలు విజృంభించునని స్టాలిన్ వాగ్దానముచేసెను. అదేవిధంగా ఆయన చేసెను."

విమానబలముల కృషిని బ్రిటిషు ప్రధాని అభినందించి ఇట్లనెను: "ఇతర బలములలో కన్న, టీటిలో జనసమ్మర్దం 7000 మంది బ్రిటిషు వైమానికులే మరణించారు, లేక కనుపించడంలేదు."

యుద్ధరంగము లన్నింటిలో అమెరికనులతో సమానంగా బ్రిటిష్ తదితర దేశపౌరులు పాల్గొంటున్నారనీ, సైన్యములపైజనుబట్టి అంచనా వేస్తే బ్రిటిష్ సైనికుల నష్టములే ఎక్కువనీ చర్చిల్ ప్రకటించెను. శత్రువేడియోలో దీనివిషయమై దుష్ప్రచారం జరగవచ్చును గనక ఈమాట చెప్పవలసి వచ్చెనని ఆయన చెప్పెను. పశ్చిమ యూరప్ ప్రజాస్వామ్యరాజ్యాలు, ఆంగ్లభాష వాడుకగాగల ప్రబలమైన రాజ్యములు ఏకమై ఈ యుద్ధంలో పాల్గొనడం ముదావహమని చర్చిల్ తెలియజేసెను.

టాంకు నుగూర్చి ప్రస్తావించి బ్రిటిషు ప్రధానమంత్రి ఇట్లనెను: "దర్శనుల ట్రైగ్, పాంథర్ టాంకులు సరకులకే ముఖ్యంగా వినియోగపడుతవి. మన క్రామ్వెల్, షెర్మన్ టాంకులు దెబ్బతీయడానికి ఉపకరిస్తవి. చర్చిల్ ఎటుపడితే అటే, దేనికైనా సందర్భసారంగా ఉపకరిస్తుంది. (వ్వు) జర్మన్లు ఇంకవరకు కొత్త కంటాంకులు ప్రయోగించలేదు. మిత్రమండలి వద్ద కొత్తకం టాంకులే. ఇంకా శానా వున్నయి, కొత్తగా కనిపెట్టిన బాంబు. వాటిసంగతి ఇప్పుడు చెప్పను."

రెక్కల బాంబులపిసురుడుపై చర్చిల్ ఇటనెను: "రెక్కల బాంబు మూలస్థానాలు మహత్తరమైనంతవరకు వీటి పీడవదలుతుంది. ఖచ్చితంగా నేను చెప్పజాలను. రాకెట్ల విసురుడులో గల టెక్నికల్ యిబ్బందులన్నిటినీ జర్మనులు తొలగించుకోగల్గిరా? అన్నది ప్రశ్న. ఐనప్పటికీ వీటి బాధను తక్కువజేసే నేను చెప్పదలచుకోలేదు అన్నిటినీ భరించడానికి మీరు సిద్ధంగానే వున్నారు ఇప్పటి వరకు 4500 టన్నుల బాంబులు జులై 31 వరకు పడినవి జర్మనీపై మిత్రసైన్యాలు 48,000 టన్నుల బాంబులను విసిరినారు.

బ్రిటిషు సామ్రాజ్య, అమెరికా, రష్యా, ఫ్రాన్సు అన్నిదేశాలు కలిసి సమరస భావంతో యీసమస్యలను చక్కపరచగలవని చర్చిలు ఆశించెను. అందుకనే తాను, ఈడెను మాటలాడుకొని పోలండు (లండన్) ప్రధాని స్టాన్లీపోలు మాస్కో పంపడం, స్టాలిను ఆయనను ఆహ్వానించడం జరిగింది పోలండు సైన్యాలన్నీ, ప్రభుత్వశక్తులన్నీ ఏకమై కృషిచేయవలెనని ఆయన తెలియజేసెను. సాహసించి జర్మన్‌లను ఎదిరించిన పోలండు రాజధాని రష్యను సాయుధ శక్తిసూలాన విముక్తిగావోయే ఈ సమయంలో పోలిష్‌శక్తుల ఏకీభావం స్థిరమైతే చాలా బాగుంటుందని ఆయన చెప్పెను.

జర్మనీ టర్కీపై దూకునా?

జర్మనీ టర్కీపై దుముకవచ్చును. లేక బల్గేరియా దూకవచ్చును. ఇక్కడివలనే టర్కీనగరములు భయానకమైన బాంబువర్షమును అనుభవించగలవు. ఏమైనాకానీ టర్కీకి అండగా బ్రిటన్ వుంటుంది కాని ఇందుకు జవాబ్దారీ నాది కాదు' కెమల్‌పాషా టర్కీ రష్యాల స్నేహాన్ని స్థాపనచేసెన, ఇందుయూలాన ఆ మైత్రి పెంపొందగలదని బ్రిటిషు ప్రధానమంత్రి టర్కీ - జర్మనీ తెగతెంపుల విషయమై ప్రస్తావించి చెప్పెను. యుగోస్లావియా పరిస్థితిచక్కబడెనని ఇప్పటి గ్రీసు ప్రభుత్వం ప్రాతినిధ్యం గలదేనని ప్రకటించెను.

భావి ప్రపంచ వ్యవస్థ విషయమై వెల్వడిన అనేక ప్రకటనల సంగతి ప్రస్తావించి చర్చిల్ ఇట్లనెను: "ఇందులో నేను మరీ వివరములను చెల్లను బలవంతులైన ఇతర దేశప్రతినిధులను ఇదమిత్థమని చెప్పనివ్వండి, అంతవరకు ప్రపంచ సంఘస్థాపన సూత్రానికి కట్టుబడి వున్నామని సూత్రం మనం చెప్పి పూరకోడు. మంచిదిగాదా? అని నా ప్రశ్న. వాషింగ్‌టన్‌లో జరిగే చర్చల సంగతి తెలిసిన తర్వాత, దీనివిషయమై మరికొంత స్పష్టమైన అభిప్రాయం మనకు ఏర్పడగలదు."

చర్చిల్ ఉపన్యాసానంతరం జరిగిన చర్చలో, బ్రిటిషుప్రభుత్వం గ్రీస్ పాలసీ విమర్శకు గురియైనది. బ్రిటను పాలసీ సరిగానందున మధ్యధరారంగంలో యుద్ధం ఒకసంవత్సరం అనవసర ఆలస్యమైనదని అనురాన్ బెవాన్ అనెను. అభివృద్ధి నిరోధక గ్రీకురాజుపక్షాన్ని బలపరచి, గ్రీస్ ప్రజాశక్తులను బ్రిటను నిరుత్సాహపరిచిందని గ్రీక్‌వుడ్ విమర్శించెను. జనరల్ ఫ్రాంకోనుగూర్చి చర్చిల్ మునుపు పలికిన వాక్యాలు సైతం అనేక అపోహలకు కారణం కల్గించెనని ప్రకటించెను. జర్మనీలో కల్లోలం పుట్టిందిగనక ఇక జర్మను ప్రజలు యుద్ధయత్నానికి సహాయపడరాదనీ, సహాయపడితే వారికి రాగల చిక్కులను గూర్చి ఎందుకు హెచ్చరిక చేయరాదని ఆయన సూచించెను.

చర్చలో కడపట ప్రసంగిస్తూ జర్మనీతో సంధిచేసుకోరాదా అన్నమాటకు ప్రత్యుత్తరంగా ఈడెన్ ఇట్లనెను:

"మిత్రజర్మనీ యుద్ధానికి దిగవలెననే మనప్రభుత్వంగల ఏ జర్మనీ ప్రభుత్వంతోగాని రాజీ కుదరదు. నాజీతత్వం జర్మనీలో జీర్ణించింది గనక, స్వేచ్ఛగా, తమ ప్రాబల్యం నశించేతీరు, సంధికి జర్మను ఒడంబడితారని నేననుకోను" వాషింగ్‌టన్ కాంతి చర్చల విషయమై ఆయన ఇట్లనెను: "ఇదివరకే సంగతి డొమీనియన్లతో సంప్రదించడమైనది. ఇప్పటికి ఈ చర్చలు ముగిసిన తర్వాత వివరాలు సభ వారికి తెలియజేయబడును. చర్చలు అంతర్జాతీయంగా ఆమోదం పొందగలవని ఆశిస్తున్నాను"

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 2:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు 21.04/21.04: డిసెంబరు 20.86/20.86 జనవరి 20.74 / 20 74 మార్చి 20 69 / 20 69 మే 20 50/20-50 జూలై 20.33/20 33 బిరింగ్ హోదరు 21-29

అక్టోబరు (లివర్పూలు) 21. 7
(లివర్పూలు) 21.03

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		21.13
నిన్న	,,	21 09
నేటి ముగింపు వెల		21 04
నిన్న	,,	21 14

మూలవ్యాధిని

యెందుకు

రూపుమాపకూడదు?

జాంబక్ అద్భుతముగా

ఉపశమింపజేస్తుంది

ప్రాణకంటకమైన ఆ ప్రేసుల జబ్బు, మూలవ్యాధినుంచి విముక్తులుకండి. దుర్భరమైనమంట, ఎడతెగని రక్తస్రావాన్ని అశ్రద్ధచేసి నీరసించకండి. అద్భుతమైన యీమూలికా అంజనము పెడిన నరాలపై అద్భుతముగా పనిచేస్తుంది. జాంబు, రక్తస్రావాన్ని అరికట్టి మూలవ్యాధిని మటుమాయం చేస్తుంది. కాబట్టి యీమీదట అవస్థపడకండి. అనుదినం జాంబక్ అంజనాన్ని వాడండి.

ఏజంట్లు:—దాదా అండ్ కో., పార్కుటౌన్, మద్రాసు.

ఎల్లప్పుడు జాంబక్ వాడుడు

ZAM-BUK

ఇందు జంతువుల క్రొవ్వులేదు

4-8-44 రాజా డైమండ్ ఇండస్ట్రీ వారి

కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK



REGISTERED

Prompt attention to V. P. P. orders.

ప్రస్తుతకాలపు నవీననగలకు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా ట్రేడ్ మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాబువ్యాపారులయొద్దను దొరకును.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,

పెద్దబజారు, :: తిరుచినాపల్లి.

పార్టనర్లు: ఎం. రామస్వామి చెట్టియార్, ఆర్. సౌరిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎస్. రామచంద్రపిళ్లై.

ప్రజానురంజకమగు 8 వ వారము

ది 4—8—44 శుక్రవారంనుంచి

సాగర్ లో

శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు, ఇతరదినములు 2 ఆటలు సా॥ 6-15, రా॥ 9-30 కు

రంజిత్ వారి సంగీత చిత్రరాజము.

తాన్‌సేన్

నైగాల్ & ఖుర్షీద్

మిక్కిలి సొగసైన 13 పాటలు విని చూచితీరవలసిన చిత్రము

సహాయ నటీనట వర్గము: ముబారక్, కమలాఝఱ్ఱీ, కేసరి.

విజయవంతమగు 27 వ వారము

ది 4—8—44 శుక్రవారంనుంచి

సెలెక్టు లో

శని. ఆదివారములు 3 ఆటలు, ఇతరదినములు 2 ఆటలు సా॥ 6-15, 9-30 కు

ప్రకాశ్ వారి అత్యుత్తమ చిత్రము

రాం-రాజ్య

తన విజయయాత్రను సాగించుచున్న మీ అభిమాన చిత్రము.

బొలుపుగా నుండి సంఘమును ధిక్కరించిన జ్ఞాన పిపాసు మానవుడై రాజాధికారమును ధిక్కరించిన న్యాయమూర్తి

ప్రభాత్ వారి

రాం శాస్త్రి

తారాగణం:

జాగీర్దార్ లలితాపవార్ మీనాక్షి హన్స

మద్రాసు

ప్రభాత్ లో

ఈ తరువాతి మార్పు

ఈ చిత్రము ప్రభాత్ వారిదని జ్ఞాపకముంచుకొనుడు

డిస్ట్రిబ్యూటర్లు: ఫేమస్ పిక్చర్సు, బెంగుళూరు సిటీ.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.